Volume V - Issue XI
November 2022

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



## కృతజ్ఞత

సంపాదకీయం

# కృతజ్ఞత

అరుణ్‌కు వినిపించదు, మాట్లాడలేడు, కాని క్రమం తప్పకుండా చర్చికి వెళ్తుండేవాడు. అయితే, చర్చి అయిపోయిన తర్వాత బాధగా ఇంటికి తిరిగొచ్చేవాడు. ఎందుకంటే తనకు గానీ, చర్చిలో వాళ్ళకు గానీ సంజ్ఞా భాష రాదు. ఒకసారి సంజ్ఞా భాష బాగా తెలిసిన ఒక వ్యక్తి ఆ చర్చికి వచ్చాడు. అక్కడున్న సమస్యను గమనించి ఒక సంజ్ఞా భాష క్లాస్‌ను మొదలుపెట్టాడు. అరుణ్ హృదయం ఎంతో కృతజ్ఞతతో నిండిపోయింది. తను కృతజ్ఞతతో, మీటింగ్స్‌లో పాల్గొనడాన్ని చూస్తుంటే ఆ భాష నేర్పించిన వ్యక్తికి బహుమానం పొందినంత సంతోషంగా ఉంది. అరుణ్‌తో మాట్లాడడానికి చర్చిలో వాళ్ళు ఎంతో పట్టుదలతో సంజ్ఞా భాషను నేర్చుకుంటుంటే చూసి "నన్ను ప్రేమించే ఇంతమంది ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది" అని చెప్పాడు.

కృతజ్ఞత కలిగివుండడం అనేది ఎంతో గొప్ప లక్షణమని, దాని వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని చాలా మందికి తెలిసినప్పటికీ కృతజ్ఞతతో జీవించే వారు అరుదు. దానికి గల కారణం పొందుకున్న మేళ్ళను మరచిపోవడమే. "నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము" (కీర్తన 103:1-2) అని దావీదు అంటున్నాడు.

దావీదు దేవుడు చేసిన మేలులను గుర్తు చేసుకుంటూ నిత్యం దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించేవాడు. ప్రతి విషయంలో దేవుని మీద ఆధారపడుతూ, ఆయన సహాయంతో ప్రతి సమస్యను పరిష్కరించుకోవడం ఆయన చేసిన సహాయాన్ని బట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించడం దావీదుకు అలవాటుగా మారిపోయింది.

చాలా మంది సమస్యల గుండా వెళ్ళున్నప్పుడు, ఆ సమస్యలు తీరితే దేవుని కృతజ్ఞుడనై ఉంటాను అని అనుకొంటుంటారు. అయితే, ఇంత వరకు దేవుడు మనకు చేసిన మేలులను బట్టి ఎంతవరకు కృతజ్ఞత కలిగియున్నామని ఆలోచిస్తే చాలామంది కృతజ్ఞత లేని జీవితమే జీవిస్తున్నామని సమాధానమిస్తారు.

ఒకరోజు యేసుప్రభువు దగ్గరికి పది మంది కుష్ఠరోగులు వచ్చారు. ప్రభువా, మమ్మును కరుణించుమని ఆయనను వేడుకున్నారు. అప్పుడు ఆయన మీరు వెళ్ళి, మిమ్మును యాజకులకు కనుపరచుకోండని చెప్పగా వారు ఆ మాట నమ్మి వెళ్ళారు. వారు అలా వెళ్తుండగానే శుద్ధులైరి. అయితే, వారిలో ఒకడు మాత్రమే తనకు స్వస్థత కలుగుట చూచి గొప్ప శబ్దముతో దేవుని మహిమపరుస్తూ, తిరిగి వచ్చి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ, ఆయన పాదాల యెదుట సాగిలపడ్డాడు. వాడు సమరయుడు (లూకా 17:15-16). మిగిలిన తొమ్మిదిమంది కృతజ్ఞతలు చెల్లించాలన్న విషయమే మరచిపోయారు. ఈ రోజులలో మనలో చాలా మంది దేవుడు చేసిన మేలులను మరచిపోయి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించడం మానేసి ఎంత సేపు వారికున్న సమస్యలను బట్టి సణుగుతూ నిరాశకు, నిస్పృహకు లోనవుతున్నారు. మన దేవుడు మనకున్న ప్రతి సమస్య నుండి విడిపించడానికి చాలినవాడని గుర్తుంచుకోవాలి. ఆయనకు అసాధ్యమైనది లేదనే విషయాన్ని గుర్తుంచుకొని మన దృష్టిని సమస్యలమీద కాకుండా వాటిని పరిష్కరించే దేవునివైపు మరల్చుకుందాం.

ఇప్పటి వరకు దేవుడు చేసిన మేలులను గుర్తు చేసుకుంటూ ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిద్దాం. అలాగే ఆయన చేయబోయే మేలులను బట్టి కూడా కృతజ్ఞతాస్తుతులు చెల్లిద్దాం. చేయబోయే మేలులను బట్టి ముందుగానే కృతజ్ఞతాస్తుతులు చెల్లించడం అనేది మన విశ్వాసాన్ని కనుపరిచే ఒక ప్రక్రియ. దీని వలన దేవుని అద్భుతాలను మన జీవితంలో చూడగలం.

కృతజ్ఞతతో కూడిన జీవితం మనల్ని దేవునిలో స్థిరపరుస్తుంది. దేవునియెడల విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. క్లిష్ట పరిస్థితుల్లో కలవరాన్ని తగ్గిస్తుంది. నిరీక్షణ, పవిత్ర జీవితాన్ని కలిగి జీవించేలా చేస్తుంది. కృతజ్ఞతలేని లేనివారంటే దేవునికి ఇష్టం ఉండదు.

దేవునికి అప్పుడప్పుడు థాంక్యూ అని చెప్తే సరిపోదు, దావీదు, సమరయుని లాగా కృతజ్ఞతా స్వభావాన్ని పెంచుకోవాలి. లేకపోతే దేవుని కృపను మర్చిపోయి, మనం అన్నిటికి అర్హులమనే అహంతో, ప్రత్యేకమైన వాళ్ళమని అనుకొనేలా చేస్తుంది. జీవితంలో దేవుడిచ్చే సంతోషం, సమాధానం, సాత్వికమైన మనస్సు ఉండదు. "అంత్యదినములలో" మనుష్యులు 'కృతజ్ఞతలేనివారిగా' తయారవుతారని బైబిలు హెచ్చరించింది (2 తిమోతి 3:1,2). మనం జాగ్రత్తగా ఉండకపోతే, నేడు అంతటా కనిపిస్తున్న కృతజ్ఞతారాహిత్యం మనలోని కృతజ్ఞతాభావాలను అణచివేసే ప్రమాదముంది.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue XI, Nov 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| Be Joyful | 4 |
| కృతజ్ఞతా హృదయంతో | 6 |
| Don't Complain | 8 |
| పరిచర్యను సొంతం చేసుకొందాం | 10 |
| Evangelism through Media | 13 |
| ప్రతిదానిని బట్టి ఎల్లప్పుడూ | 17 |
| బ్రదర్ ఆండ్రూ | 18 |

**EDITORIAL BOARD**

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Secretary: Mr.T.Nani Babu, Hyderabad

**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

**UESI-TS Account Details**

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

**VV & LITERATURE Account Details**

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765

**Note:This account is only for VV & Literature purchases**

**Theme for**

**Dec'22 - Peace on earth**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన ....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## QUOTE



**We need to discover all over again that worship is natural to the Christian, as it was to the godly Israelites who wrote the psalms, and that the habit of celebrating the greatness and graciousness of God yields an endless flow of thankfulness, joy, and zeal.**

**- J.I. Packer**

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)

విద్యార్థులకు - రూ. **150/-**

గ్రాడ్యుయేట్లకు - రూ. **300/-**

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. **2000/-**

సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. **2000/-**




***Rejoice always, give thanks in all circumstances for this is God's will for you in Christ Jesus***

***••• 1 Thessalonians 5:18 •••***

We have been always told and hear that we should constantly be rejoicing and be joyful in the Lord, but is it that easy to maintain the consistency regardless of the circumstances? However, we are called to live to a higher standard and not to be satisfied with just a little religion thrown into our lives; that is a shallow substitute for what God wants for us.

Our forefathers in faith showed us that we can be joyful under various circumstances, from David dancing before the Ark when he has everything as a king to Paul and Silas singing when they are tied up with the chains in a prison. The circumstances did not affect their joy in Christ. As I have mentioned in the opening verse, it is God's will for you and me to be joyful always.

## Being joyful in struggles

These are the phases of life that test our mettle in Christ. I am very certain that every believer will go through these phases. If you have not gone through one yet, be ready; there might be one sooner or later.

## Acceptance

We do not need to know the reason behind every struggle. Sometimes God might or might not reveal, but accepting His will for your life is always the best thing you can do rather than finding the reasons. "In Acceptance Lieth Peace".

## Obedience

Submit to His word as an obedient servant and acknowledge His sovereignty. "Obedience always leads finally to joy."

Being joyful in struggles and praising Him is the unique characteristic that only a believer in Christ can possess; this is what differentiates us from others. We live by faith and not by sight, this is the primary reason that we can praise Him under any circumstances.

## Being joyful in plenty

Giving thanks when you have everything is a will to choose, it is not going to happen because you feel good about it, that is mere emotion from deep down in your heart. There is always a danger that we might lack gratitude for what He has provided, and getting used to that makes us lose passion for doing His ministry. So, we should strive to be humble with gratitude, acknowledging that everything we have is just because of His grace towards us.

## Conclusion

I would like to conclude with a statement by Francis De Sales, "Strive to see God in all things without exception, and acquiesce in His Will with absolute submission. Do everything for God, uniting yourself to Him by an upward glance, or by the overflowing of your heart towards Him".

May God be with you!

**- K Adam Kumar,**
Kodad




"మన ప్రభువైన యేసు క్రీస్తు నామమున దేవునికి ఎల్లప్పుడు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుము"

– (ఎఫెసి 5:20)

## Give thanks with a greatful heart

Give thanks with a grateful heart
Give thanks to the Holy One
Give thanks because He's given Jesus Christ, His Son

Give thanks with a grateful heart
Give thanks to the Holy One
Give thanks because He's given Jesus Christ, His Son

And now let the weak say, "I am strong"
Let the poor say, "I am rich
Because of what the Lord has done for us"

And now let the weak say, "I am strong"
Let the poor say, "I am rich
Because of what the Lord has done for us"

Give thanks with a grateful heart (with a grateful heart)
Give thanks to the Holy One (to the Holy One)
Give thanks because He's given Jesus Christ, His Son

Give thanks with a grateful heart (with a grateful heart)
Give thanks to the Holy One (to the Holy One)
Give thanks because He's given Jesus Christ, His Son

And now let the weak say, "I am strong"
Let the poor say, "I am rich
Because of what the Lord has done for us"

And now let the weak say, "I am strong"
Let the poor say, "I am rich (I am rich)
Because of what the Lord has done for us"
Give thanks

We give thanks to You

హెన్రీ స్మిత్ జూనియర్ సుమారు మూడువందల ఆరాధనా గీతాలను స్వరపరిచాడు, కానీ "గివ్ థ్యాంక్స్" (1978) మాత్రమే ప్రచురించబడి, విస్తృతంగా రికార్డ్ చేయబడినది. పాట పాడడం ప్రారంభించిన తొలినాళ్లలో స్వరకర్త ఎవరో తెలియదు. అప్పుడప్పుడు ఘనత మరొకరికి ఆపాదించబడేది. స్మిత్ నార్త్ కరోలినాలోని క్రాన్‌నోర్‌లో జన్మించాడు. అతను తన ప్రారంభ సంవత్సరాల్లో పియానో పాఠాలను నేర్చుకోవడం ప్రారంభించినప్పటికీ, అతని సోదరుడి గిటార్ సంగీతంపై అతనికి ఆసక్తి కలిగింది. అతను గిటార్ మాన్యువల్ చదవడం ద్వారా వాయించడం నేర్చుకున్నాడు మరియు త్వరలో పాటలు కంపోజ్ చేయడం ప్రారంభించాడు.

అతను కింగ్స్ కాలేజీ (బ్రిస్టల్, టేనస్సీ)లో విద్యార్థిగా ఉన్న సంవత్సరాల్లో, సంగీతం అతనికి మరింత ముఖ్యమైనదిగా మారింది. తరువాత క్రీస్తు కోసం మాత్రమే పాటలు రాయాలని కోరుకున్నాడు. 1978లో విలియమ్స్‌బర్గ్ న్యూ టెస్టమెంట్ చర్చి (వర్జీనియా)లో 2 కొరింథీయులు 6:10పై బోధిస్తూ పాస్టర్ ఇచ్చిన ఉపన్యాసానికి ప్రతిస్పందనగా "ధన్యవాదాలు ఇవ్వండి" రాశాడు. కొంతకాలానికి, హెన్రీ, అతనికి కాబోయే భార్య సిండీ ఈ పాటను చర్చిలో అనేక సందర్భాల్లో పాడారు. చర్చికి హాజరైన ఒక సైనిక దంపతులు ఆ పాటను తమతోపాటు జర్మనీకి తీసుకువెళ్ళారు, తరువాత ఈ పాట బాగా ప్రాచుర్యంలోనికి వచ్చింది.

1986లో ఒక స్నేహితుడు స్మిత్‌కు ఇంటిగ్రిటీ మ్యూజిక్ పాట రికార్డింగ్ యొక్క క్యాసెట్ టేపును తీసుకువచ్చాడు. అతను రచయితను "అన్‌నోన్" అని రాశాడు. హెన్రీ స్మిత్ ప్రచురణకర్తను సంప్రదించాడు. ఈ పాట యాభై సార్లకు పైగా రికార్డ్ చేయబడి, అనేక సేకరణలలో ప్రచురించబడినందున స్వరకర్తను గుర్తించడానికి ప్రయత్నిస్తున్నామని వారు అతనికి తెలియజేశారు.

ఈ పాట మొదటిసారిగా ఒక ఆక్టావో వలె కనిపించింది, "గివ్ థాంక్స్" (మొబైల్, ఎ.ఎల్, 1978). డోనాల్డ్ హుస్టాడ్ యొక్క ది ఆరాధనా చర్చి (కరోల్ స్ట్రీమ్, ఐఎల్, 1990) దీనిని మోసుకువెళ్ళిన మొదటి ప్రామాణిక స్తోత్రంగా ఉండవచ్చు. ఇవాంజెలికల్ బ్రిటీష్/అమెరికన్ కీర్తన రచయిత బ్రయాన్ జెఫ్రీ లీచ్ (1931–2015) 1989లో బిల్లీ గ్రాహం యొక్క "మిషన్ ఇంగ్లాండ్" క్రూసేడ్‌లో ఈ పాటను విని, దానిని కీర్తనల కమిటీకి సిఫారసు చేశాడు (హుస్టాడ్, 1990, నెం. 496). ఇది ఇవాంజెలికల్స్‌లోనే కాకుండా అందరు పాడే పాటగా గుర్తింపు పొందింది. ఇరవై ఒకటవ శతాబ్దపు కీర్తనలలో ఇంకా ఈ పాటను ప్రచురిస్తూనే ఉన్నారంటే ఈ పాట యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు.

హెన్రీ స్మిత్ నిరుద్యోగం, ఆర్థిక అభద్రత, మరియు క్షీణించిన దృష్టి లోపం కారణంగా అనిశ్చిత భవిష్యత్తులో ఈ పాటను స్వరపరిచాడు, చివరకు అతను పూర్తి అంధుడిగా మారాడు. నిస్సందేహంగా అతను, "అందుకే, క్రీస్తు కొరకు, నేను బలహీనతలలో, అవమానాలలో, కష్టాలలో, హింసలలో, కష్టాలలో ఆనందిస్తాను. నేను బలహీనంగా ఉన్నప్పుడు, నేను బలంగా ఉన్నాను" పౌలు మాటలలోని బలాన్ని కనుగొన్నాడు (2 కొరింథీ 12:10). "గివ్ థాంక్స్" అనేది నిజంగా అంతర్జాతీయ కృతజ్ఞతా గీతం.

(Taken from https:://umcdiscipleship.org/ History of Hymns : Give thanks with a Great Full heart)

– మండవ గురునాథం, గ్రాడ్యుయేట్, నల్లగొండ



# DON'T COMPLAIN

In the journey of life from the Bible in Genesis, we see the first man, Adam, encountering happiness, pain, and anguish, finally rebelling against God. Man was created by God in his own image. God made Adam in charge of the whole creation but forbade him from eating the fruit of the tree of knowledge of good and evil, from which he would surely die. The craftiness of the serpent (Satan) to destroy the plan of God and his word, the greediness and the pride of life, believing the serpent's word by Eve, foolish behaviour dishonouring God's word by Adam, and blaming God led to the diminishing Godly image of mankind.

There are many righteous men and women of faith in the Bible who did not accuse God, even in miserable situations.

Abraham accepted God's call without asking where the promised land was and when he would go there. When God decided to destroy Sodom and Gomorrah, Abraham pleaded to save it for the sake of Lot, but when God asked him to sacrifice Isaac, he silently obeyed, not even thinking what would happen to his clan.

Joseph, who was very close to God, was put in the pit, sold out as a slave, and faced untold difficulties yet he did not accuse God.

Naomi, in the book of Ruth, states that the hand of the Lord has gone out against her. Despite the feeling, she goes back to God in repentance, trusting the sovereignty and goodness of God. Through Naomi, Ruth was saved, and the Saviour of the world came through them.

The Greek word "complainer" means literally one who is discontented with his lot in life. It is akin to





After the Apostles, the heroes of faith like Polycarp, William Tyndale, Gladys Stains, and many others did not blame God in their suffering.



the word "Grumbler". (www.gotquestion.org).

The Book of Job offers the most in the way of complaints towards God. Yet Job did not sin (Job 1:22; 2:10). Job was a man who was able to sanctify his complaint. That shows his humility.

In Luke 22:42 (NIV), we see Jesus kneeling down and praying, "Father, if you are willing, take this cup from me: Yet not my will, but yours be done." God did not take away the cup. But in v43 we see an angel strengthening him.

After the Apostles, the heroes of faith like Polycarp, William Tyndale, Gladys Stains, and many others did not blame God in their suffering. Their lives are living examples for us Let our lives be an expression of praise and worship of the Lord.

**- Revathi Kumar,** Hyderabad


(He is used by God among Friends of other faiths.)

## VIEWS OF FAMOUS PEOPLE

- Eighty and six years have I served Christ, nor has He ever done me any harm. How, then, could I blaspheme my King who saved Me?....I bless Thee for deigning me worthy of this day and this hour that I may be among Thy martyrs and drink the cup of my Lord Jesus Christ - Polycarp
- I have the choice to be angry at God for what I don't have, or be thankful for what i do have - Nick Vujicic
- Jesus wept, but He never complained. - Charles Spurgeon
- A complaining tongue reveals an ungrateful heart. - William Arthur Ward



# పరిచర్యను సొంతం చేసుకొందాం



యుఇయస్ఐ ఒక గొప్ప ప్రత్యేకమైన పరిచర్య. దేవుడు ప్రొ.ఇనాక్ గారిని దర్శించి ప్రోత్సహించి యిచ్చిన గొప్ప దర్శనం. నశించిపోతున్న విద్యార్థి విద్యార్థినీలకు సువార్త చెప్పి, రక్షణలోకి తీసుకొచ్చి, శిష్యులుగా, నాయకులుగా తయారుచేసే పరలోక సంబంధమైన పరిచర్య.

### యుఇయస్ఐ విజన్

మార్పు చెందిన విద్యార్థులు ప్రభువైన యేసుక్రీస్తు శిష్యులుగా కళాశాల ప్రాంగణాలను, దేశాన్ని ప్రభావితం చేయడం

### యుఇయస్ఐ మిషన్



భారతదేశంలోని కళాశాల విద్యార్థులను క్రీస్తు సువార్తతో సంధించి వారు సంఘానికి, సమాజానికి సేవ చేయు యేసు క్రీస్తు శిష్యులుగా తర్ఫీదు చేయటం.

గొప్ప స్టేట్‌మెంట్ కలిగిన ఈ పరిచర్య దర్శనాన్ని, పరలోకంలో ఉన్న దేవదూతలకు కూడా లేని గొప్ప భాగ్యాన్ని మానవులమైన మనకు దేవుడు అందించాడు. దేవుని బిడ్డలు దేవుని గూర్చిన సువార్తను భూలోకంలో ప్రకటిస్తుంటే పరలోకంలో గొప్ప సంతోషం కలుగుతుందని వ్రాయబడింది (లూకా 15:7,10). పరలోకంలో వున్న వారు సంతోషించే పని భూలోకంలో



వున్న ఆయన బిడ్డలమైన మనం చేయగలిగే అవకాశం మనకు ఇవ్వబడింది.

ఈ గొప్ప విషయం యుఇయస్ఐ ద్వారా విద్యార్థులకు సువార్తను ప్రకటించే పని నీకు ఇవ్వబడింది. ఈ దర్శనాన్ని దేవుడు నాకు అనుగ్రహించాడనే గ్రహింపుతో మనలో, మన దేశంలో బాధ్యతను గుర్తెరిగి 'ఇది నాది' అనే సంకల ్పంతో అభివృద్ధి చేసి అంచెలంచెలుగా, శాఖోపశాఖల ుగా అభివృద్ధి చేస్తున్న గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ అనేకమంది వున్నారు.

**ఈ పరిచర్యను సొంతం చేసుకొని జీవించేవారి దృక్పథం ఎలా ఉంటుందంటే,**

- దర్శనం కలిగి ఇది నాది అని భావిస్తారు.
- దేవుని చిత్తానుసారంగా జీవిస్తారు
- త్యాగపూరితమైన జీవితం కలిగి వుంటారు (తిన డానికి పిడికెడు భోజనం మా ఇంట్లో వుంటే మొట్టమొదట అది నీకిస్తాను -ప్రొ.ఇనాక్).
- ఆతిథ్యం ఇస్తూ ఎప్పుడు వారి గృహాలను తెరిచి ఉంచుతారు.
- ఇతర గ్రాడ్యుయేట్స్‌తో మంచి సంబంధాలు కలిగి సహవాసం చేస్తారు.
- తగ్గింపు స్వభావం కలిగి వుంటారు
- ప్రార్థనా జీవితం కలిగి వుంటారు (లూకా 22:44-50)
- ప్రేమను పంచి ఇచ్చేవారుగా ఉంటారు (యోహాను 11:35)
- మాదిరికరమైన జీవితం కలిగి వుంటారు.
- ఐక్యతను కోరుకుంటారు.

పరిచర్యను సొంతం చేసుకోవడం అనేది నిజమైన గృహ నిర్వాహకత్వం లాంటిది.

**ఈ పరిచర్యను అభివృద్ధిలోకి తీసుకొని రావాల నుకొనేవారికి ఉండాల్సినవి.**

### 1. ప్రార్థన

వీరు ప్రార్థించడానికి ఎప్పుడు ముందుంటారు, ప్రార్థించమని ప్రోత్సహిస్తారు. ప్రార్థించడానికి ఇతరులను తీసుకెళ్ళి ప్రార్థన కూడికలు క్రమంగా జరిగేటట్లు చూస్తారు. ప్రార్థన ద్వారా కళాశాలలో పరిచర్యకు ద్వారాలు తెరిపించాలని ఎదురుచూస్తారు. అడుగుపెట్టి అడుగుతారు. అవకాశం కోసం ఎదురుచూస్తారు.

### 2. సహవాసం

విద్యార్థులను క్రమంగా కలుస్తారు. వారిని భద్రపరుస్తారు. వారితో కలిసి సంభాషిస్తారు. వాక్యాన్ని వారికి వివరించి చెప్పే ఏ చిన్న అవకాశమును వదులుకోరు. విద్యార్థులను కల ుసుకోవడానికి బైబిల్ స్టడీస్‌కు వెళతారు.. వారి ని వెంటబెట్టుకొని ఆరం విద్యార్థులను కలుస్తారు. తోటి గ్రాడ్యుయేచ్చుతో కలిసి సహవాసం చేయటానికి ఎదురుచూస్తారు. ఇతర గ్రాడ్యుయేట్స్‌తో కలిసి విద్యార్థులను కలుస్తారు. విద్యార్థులైతే జూనియర్ విద్యార్థులను తీసుకొని గ్రాడ్యుయేట్స్ గృహాలకు వెళతారు. యంపిసిలలో కూడా సహవాసంగా ప్రార్థిస్తారు. సహవాస కూడికలకు మానకుండా వెళతారు.

### 3. ఇన్వాల్వ్మెంట్

విద్యార్థి పరిచర్యలో పాల్గొనుటకు ఎలాంటి చిన్న అవకాశమును వదులుకోరు. అవకాశం కలుగచేసుకొని దూరిపోతారు. బైబిల్ స్టడీస్ తీసుకొనుటకు, విద్యార్థులను, ఇతర గ్రాడ్యుయేట్స్‌కు అవసరమైన సలహాలు, సూచనలు చేయుటకు ఇష్టపడతారు. అన్‌రీచ్డ్ ఏరియాలు ఏమైతే వున్నాయో వాటిని రీచ్ అవుటకు ఇతర విద్యార్థులతో గ్రాడ్యుయేట్స్‌తో కలిసి ప్రయత్నం చేస్తారు. కమిటీలలో లేకున్న అడిగి పని తీసుకొని చేయుటకు ముందుంటారు. కమిటీలో వున్న వారికి సల హాలు ఇస్తారు. కమిటీలో లేకున్నా కమిటీ ద్వారా పని చేయుటకు తమ ఆలోచన వారికి చెప్పి పని జరిగేటట్లు చూస్తారు. ప్రేక్షకులుగా వుండరు. కమిటీ వారు ఏ పని చెప్పినా సాధ్యమైనంతవరకు చేయుటకు ముందుటారు. వెళ్ళగలిగితే వెళతారు, వెళ్ళలేకపోతే వెళ్ళేవారిని పంపిస్తారు.

### 4. గివింగ్

నాకు దేవుడిచ్చిన ఈ గొప్ప దర్శనం జరగాలంటే నా గుప్పిలిని ఏమాత్రం బిగించకూడదు అనే దృక్పథంతో ఎప్పుడు దాతృత్వ హృదయం కలిగి వుంటారు. సహాయం చేయవలసిన సమయంలో స్పందిస్తారు. క్రమంగా తప్పకుండా పరిచర్యకు వారు కాంట్రిబ్యూషన్స్ పంపిస్తారు. డెఫిసిట్ అనే పదం చూడడానికి ఇష్టపడరు. ఇవ్వడం ద్వారా పరిచర్య అభివృద్ధి చెందుతుందని గట్టిగా నమ్ముతారు.

అవసరానికి తగ్గట్టుగా వస్తు సంపదలు వృద్ధి చెందాలని ఎప్పుడు ఆలోచిస్తుంటారు. అవసరానలు అడిగి తెలుసుకొంటారు మరియు స్పందిస్తారు

**ఆత్మ పరిశీలన**

ఒకసారి ఆగి ఆలోచించాలి, మనలను మనం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. పరిచర్యను సొంతం చేసుకున్నామనుకున్నా మనం ఒకసారి మనల ను మనమే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అప్పుడు మనం సొంతం చేసుకొన్న పరిచర్యను ఎంత బాగా చూసుకొంటున్నాం, ఎలా చేస్తున్నాం. ఎక్కడైన నిర్లక్ష్యం చేస్తున్నామేమో తెలుసుకోగలం.

మన లోకల్ ఇయులో, మన డివిజన్‌లో, మన జిల్లాలో, మన రాష్ట్రంలో ఏమైనా కళాశాలలు, యూనివర్శిటీలు, కాలనీలలో వున్న విద్యార్థులు ఇంకా రక్షణ పొందనివాడు, రీచ్ కాని కాలేజీలు, కాలనీలు ఏమైనా వున్నాయా?

మనం సొంతం చేసుకొన్నాం కాని ఇంకా ఎక్కడైనా నిర్లక్ష్యం చూపిస్తూ పట్టించుకోకుండా వుండి సన్నగిల ్లతున్నామేమో?

ఇది నా పరిచర్య దేవుడు వారు ఇచ్చిన గొప్ప దర్శనం అనే భావన లేకుండ పోతుందేమో?

ఒకప్పుడు చాలా చరుకుగా ఉండి నేడు కేవలం ప్రేక్షకులుగా వుండిపోతున్నామేమో?

జరుగుతున్న విషయాలను చూస్తుంటాం కాని తోడ్పాటు నివ్వడం లేదేమో?

ఇది మనది, నాది, నా పరిచర్య. నా ఇజియఫ్, నా బైబిల్ స్టడీ అనే భావన సన్నగిల్లి, ఇజియఫ్‌కు నెలకు ఒకసారైనా హాజరవ్వకుండా వుంటున్నామేమో. ప్రార్థన కూడికలకు వెళ్ళటానికి అసలు మనసు కలగకుండా వుంటున్నామేమో, స్టూడెంట్స్ బైబిల్ స్టడీస్‌కు వెళ్ళుటకు, తీసుకొనుటకు, స్టూడెంట్స్‌ను సీనియర్ స్టూడెంట్స్ తీసుకెళ్ళకుండా వుంటున్నామేమో, రెగ్యులర్‌గా ఆర్థికపరమైన సపోర్టు ఇవ్వకుండా వుంటున్నామేమో, అవసరాలు గురించి చదివినప్పుడు, విన్నప్పుడు స్పందించకుండా వుంటున్నామేమో?

ఓపెన్ హోంగా అందరిని ఆహ్వానించే పరిస్థితి ఉండి ఎవరైనా ఇంటికి వస్తానంటే సాకులు వెతుక్కొని వారిని ఆటంకపరుస్తున్నామేమో? ఇతరుల ఇంటికి సహితం వెళ్ళకుండా, స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ పిలిస్తే వెళ్ళకుండా, తోటి విద్యార్థుల ను సహితం తీసుకొని వెళ్ళకుండా వుంటున్నామేమో ఆలోచించాలి.

**ముగింపు**

మత్తయి 6:33, "ఆయన నీతిని రాజ్యమును..." అనే రహస్యాన్ని చేపట్టి సువార్త ప్రకటించే పనిలో శ్రమపడుతూ పరిచర్యను సంపూర్ణంగా జరిగించడానికి ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుదాం (2 తిమో 4:2-61). దేవుడు యుఇయస్ఐ ద్వారా ఇచ్చిన దర్శనం కలిగి అనేకమంది విద్యార్థులకు వ్యక్తిగతంగా యేసును పరిచయం చేస్తూ రక్షణలోనికి నడిపిస్తూ రాత్రినక పగలనక నశించిపోతున్న విద్యార్థులను అగ్నిలో నుండి లాగినట్లు వారిని రక్షించుటకు ప్రయాసపడుచూ "నా పరుగును తుదముట్టించితిని" అని పౌలు చెప్పినట్లుగా క్రీస్తు యేసునకు కలిగిన ఈ మంచి మనసు కలిగి ముందుకు సాగుదాం (ఫిలిప్పీ 2:5)

('పరిచర్యను సొంతం చేసుకొందాం' ఆర్టికల్‌ను నార్త్ తెలంగాణ స్పైకాన్-2022 సెమినార్‌లో ప్రజెంట్ చేశారు)

- యస్. శ్రీనివాసరావు, హైదరాబాద్.

వీరు యుఇయుఎస్ఐ తెలంగాణలో క్రిష్టియన్ హోం డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా ఉన్నారు.

**వార్తలు**

ప్రముఖ భారతీయ అమెరికన్ ఉద్యమకర్త, గత మూడు దశాబ్దాలుగా భారత్- అమెరికా సంబంధాల బలోపేతానికి విశేష కృషి, చేసిన స్వదేశ్ ఛటర్జీ (75)కి అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని ఉత్తర కరోలినా రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ లాంగ్ లీఫ్ పైన్ 'తో సత్కరించింది. కేరీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ కూపర్.. ఛటర్జీకి పురస్కారాన్ని అందించారు




# EVANGELISM THROUGH MEDIA

## (Old truths for a New awakening)

When you think of evangelism, you imagine someone who tries to convert people from their faith or religious beliefs. That is not the case at all. Evangelism is critical to reaching people for Christ. Christians are called to share the word of God. In other words, we are to spread the good news about salvation. The Bible says that we should "proclaim the word of His grace" (Ephesians 6:20) and "be prepared always to give an answer to everyone who asks you to give the reason for the hope that you have" (1 Peter 3:15).

There are various ways to evangelize. For example, you might create a video series on Instagram or Facebook Live. You could also post a short article on Twitter or LinkedIn. Whatever method you choose, the important thing is to be consistent in sharing the good news about Jesus with those around you.

## 1. What is evangelism?

Evangelism (or witnessing) is the act of preaching the gospel with the intention of leading the sinner to salvation through the message and teachings of Jesus Christ.

## 2. Why should we evangelize?

1. It is the eternal gift to mankind at the cost of his only begotten son, our Lord (John 3:16).
2. It's the very reason that the Son left heaven, humbled himself, and gave Himself as the sacrifice on the cross.
3. It is God's command. He said to them, "Go into all the world and preach the gospel to all creation" (Mk 16:15).
4. Love for the lost. Love should compel us to have compassion for those who are lost because of their sin. Everyone's ultimate need is salvation through Jesus Christ. Consider how richly God has loved us (1 Jn 3:1, 4:10). If we are to love our neighbour as ourselves (Matt. 7:12), we should love them as we have been loved, which is very simply but very importantly by sharing the Gospel with them.
5. Love for God. Our ultimate motivation in evangelism must be to glorify God, and God is glorified when the truth about Him is known and made known. Thus, our desire should be to glorify God by proclaiming the truth about Him as often as we can. This motivation will sustain us when our love for others runs dry. If we are to evangelise faithfully in the face of rejection, opposition, and even persecution, our prime motivation must be to glorify God.

Social media has become one of the best ways to spread the gospel. It's a great tool for evangelism because it allows you to share messages and short films, etc. By sharing these messages online, you can reach far more people than you could through traditional methods. Media has become the omnipresent backdrop of life. We live in an age where mobiles, TV, and the internet have been merged into one and have brought the world to our fingertips. Be it sports scores, TV serials, shopping sprees, advertisements, research articles, journals, and whatnot, they all are just a click or a touch away. There is no need to search for it; just Google it and you will get it.

## 3. What happened in the last 60 seconds?

- 12 lakhs people logged onto Facebook.
- About 40 lakh people were searching on Google.
- About 48 lakh videos are viewed on YouTube.
- 1.8 lakh users are scrolling on Instagram.

This is the scenario of the present generation.

Social media evangelism uses social media channels like Facebook, Twitter, LinkedIn, YouTube, Instagram, etc. as platforms to spread the gospel. It's one of the best ways to share the good news of Jesus with others.

The Internet and social media are the tools that the Lord has given us to live His commandment that the gospel is taken to the "uttermost parts of the earth." They help us share the gospel with ease, and anyone can do it.

Before you do social media ministry,Effectively, however, you must first understand the different kinds of online people. There are three basic types of people

1. Those who don't believe in God
2. Those who are Christians but aren't active
3. Those who are Christians and actively involved in ministry.

Each group has its own unique set of needs and wants. Each type of person responds differently to various forms of communication.

## 4. What are the benefits of using social media evangelism?

1. The most significant benefit of using

social media in evangelism is reaching people.

2. By posting regularly, you can share God's love with people who may otherwise never hear about Him. It's also possible to connect with people who already believe in Christ but don't yet understand why they should follow Him.
3. Sharing testimonies about how He has transformed lives through His followers is a great way to encourage others to know about Jesus.
4. In addition, by sharing testimonies of how God has worked in people's lives, you can inspire others to seek out the same kind of transformation.

## 5. What is the need for social media evangelism among students?

1. 2 central universities, 306 state universities, 130 deemed universities, 112 private universities, 67 institutions of national importance, 72,000 junior colleges, more than 35,000 degree colleges, more than 3000 polytechnic colleges, and thousands of engineering and other professional colleges, this is our beloved India.
2. Youth outreach has become increasingly important over the past few years. We have all witnessed more and more young people leaving the church for one reason or another.

In fact, it is estimated that 57% of young people who were born and brought up in church have left the church. These numbers can be scary because they tell a lot about the future of the church.

However, the church will only lose due to a lack of innovation. The church can never be at a loss except for the ones who leave. The truth is that we know where young people are and what type of content they consume.

If your goal is to reach students and young people, then you have no choice but to be present on social media.

## 6. Methods of evangelism through media?

1. Mailing evangelism through email, WhatsApp, Facebook, etc.
   Campaign evangelism by email is the act of sending evangelism messages, typically to a group of people on your list, using email or WhatsApp.
   When it comes to nurturing your members or audience, nothing comes close to the power of personalised emails.
   You can send your audience all kinds of information, including Bible lessons, articles, resources, short sermons, and so on.
2. Both video evangelism and digital evangelism involve using video as a medium. The main idea is to create videos and upload them to your website or social media platforms. Video evangelism is not new, and many ministries have used it to reach and minister to people around the world. Video evangelism ministry appears to be easy, but that’s not the case. Like social media evangelism, one must understand how to create, distribute, and monitor video content effectively. If you’re ready to start your video evangelism ministry, please check out "How to Implement the Del method for your digital ministry" and learn how to plan, build, and grow your digital ministry effectively.
3. Content evangelism is the act of spreading the Christian gospel through digital media such as video, blogs, voice, etc.

When it comes to digital evangelism methods, content evangelism is the key instrument of digital outreach. It allows audiences and search engines like Google to find the information they need on the web.

In simple terms, content evangelism involves creating, publishing, and distributing written and visual content to your target audience. The most common components of content evangelism are e-books, blogs, and webinars.

Content evangelism is effective because it can help the Christian journey from the awareness stage to the nurturing stage.

4. Podcast evangelism is the act of spreading the Christian gospel through podcasts and other voice media like broadcast.

If you are looking for a cheap and effective way to evangelize, podcasting is the way to go.

Over the past few years, we've seen rapid growth in podcasting, and in a few years, it will be as good as blogging or better.

Of all the digital evangelism methods mentioned above, recording, editing, and uploading your recordings are fairly easy to start.

Think of podcasting as digital on-demand radio that allows podcasting to be probably the easiest to start and run. Even though you need some technical skills, people listen to their favourite show anytime, anywhere.

Podcasts are effective because people can listen while they work or drive. That cannot be said about blogs and videos.

## 7. Soul searching topics

1. Why me?
2. Loneliness
3. Breaking bondages
4. Depths of the human heart
5. Perfect companion
6. Inner emptiness
7. Need more love
8. Overcoming guilty pleasures
9. Why so much pain?
10. Where is God?

## 8. The effects of social media if it is misused

Social media is a double-edged sword. We can connect with friends and family. At the same time, social media can be more addictive than cigarettes and alcohol. It has a powerful draw for many people that leads to them checking it all the time without even thinking about it.

The effects of it are

1. Depression and anxiety
2. Unrealistic expectations
3. Not enough sleep. Media use can interfere with sleep.
4. Obesity
5. Delays in learning and social skills
6. Negative effect on school performance
7. Behavior problems
8. Problematic internet use
9. Risky behaviours
10. Missing good relations.

## 9. Checklist for believers

- Is this helpful to my studies/career/spiritual life?
- Is the post-fact a true or false rumor?
- Is the post helpful or harmful?
- Is the post informational or gossip?
- Is the post relevant or irrelevant?
- Is the motive behind sharing a picture or comment self-glorification or self-gratification?
- Is it pleasing to God?

## 10. Conclusion

Believers are advised to be wise while using social media. They should never use social media solely for personal entertainment, nor should they use it to spread hate or promote sin. The Bible says believers should share God's message wherever they go (1 Cor 9:22). This means posting positive messages, sharing testimonies, and spreading hope through pictures and posts.

John Wesley says, "We have only one business on earth, and that is to save souls."

There are three powerful questions we need to ask ourselves every single day before we go to sleep and after we wake up regarding sharing the gospel. These questions are:

- If not you, who?
- If not here, where?
- If not now, when?

This topic was presented in North Telangana SPICON - 2022 seminar.

**- DRK Mahesh,** Hyderabad

## ప్రతిదానిని బట్టి

# ఎల్లప్పుడూ



అమ్మో! అప్పుడే నవంబరు వచ్చేసింది. ఇంకేముంది, కొద్ది రోజుల్లోనే 2022 పోయి 2023 రాబోతుంది. అసలు ఏం సాధించామని ఈ సంవత్సరం పరిగెడు తుంది? నేను తీసుకొన్న నిర్ణయాలు, గోల్స్ రీచ్ అయ్యానా? అనుకుంది మహిత. అమ్మో! అప్పుడే నవంబరు వచ్చేసిందమ్మ అంటూ కేకపెట్టింది క్యాలెండర్ మారుస్తూ.


ఏంటమ్మా! ఆ కేకలు. అక్టోబరు తర్వాత వచ్చేది నవంబరే కదా! దీన్లో కొత్తేమి ఉందంటూ చీరకొంగుతో చేతులు తుడుచుకుంటూ వంటింట్లో నుండి వచ్చింది. మహిత వాళ్ళమ్మ సుశీల. అది కాదమ్మా! ఈ సంవత్సరం నేను కోరుకున్నది ఏదీ జరుగలేదు. నేను ప్రార్థించిన రీతిగా ఏదీ అవలేదు అంది నిరాశగా మహిత. చేయాల నుకున్న కోర్స్ చేయలేకపోయాను. చేరాలనుకున్న కాలేజీ చేరలేక పోయాను ప్చ్! అంది బాధగా, జరిగినవన్ని గుర్తు చేసుకుంటూ. కూతురు మాటలు విన్న సుశీల మనస్సులో కలుక్కుమంది ఓ క్షణం పాటు. వెంటనే సర్దుకొని, నీ ఇష్టాలు దేవునికి తెలియజేస్తూ, నీ చిత్తమే నా జీవితంలో జరిగించు ప్రభూ! అని ప్రార్థన చేశావు కదా! ఇది దేవుని చిత్తం అని ఎందుకనుకోకూడదు. ఇప్పుడు ఇక నీవు చేస్తున్న కోర్స్‌తో నీవు సాటిస్‌ఫైడే కదా! నీవు వెళ్తున్న కాలేజీలో బైబిలు స్టడీస్ స్టార్ట్ చేశావు. నెక్ట్స్ మంత్ ఫ్రీ క్రిస్మస్ చేయాలని కూడా మీరందరూ అనుకుంటున్నారు. నీ స్టడీస్‌తో పాటు దేవుని పని కూడా సాటిస్ఫైడ్‌గా, మీనింగ్ ఫుల్ జరుగుతుంది కదా! దేవుడే నిన్ను ఇలా నడిపిస్తున్నాడేమో! ఎందుకలా కృంగిపోయి బాధపడతావెందుకూ? మహిత దేవుడు నీకు చేసిన మేళ్ళకు, ఉపకారాలకు ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించు. ఆయన ఉద్దేశ్యాలు నీపట్ల నెరవేరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించు. అంతే గానీ, ఇలా బాధపడుతూ కూర్చోవడం సరికాదు. కదా! అది దేవుని పిల్లల లక్షణం కాదు. దేవుడు నీపట్ల కలిగి ఉన్న ప్రణాళికకూ, ఆయన ఉద్దేశ్యాలకు ఆయన ఇచ్చిన రక్షణకు, ఆరోగ్యానికి, తీరుస్తున్న అవసరాలకు, పోషిస్తున్న తీరుకు, కాపాడి, సంరక్షిస్తున్న విధానానికి, వాక్యం ద్వారా మనతో మాట్లాడుతూ, గైడ్ చేస్తున్నందుకు, అడుగువాటికంటెనూ, ఊహించు వాటికంటెనూ అత్యధికంగా ఇవ్వగల్గిన దేవుడైనందుకు ఆయనకు థ్యాంక్స్ చెప్పాలి. మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట మన తండ్రియైన దేవునికి ఎల్లప్పుడూ కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి అని ఆయనకు ఇష్టం. ప్రతి విషయములోనూ ఆయనను స్తుతిస్తూ, కృతజ్ఞతలు చెప్పడం ఎప్పుడూ మర్చిపోకు. ఆయన గుణలక్షణాలను కీర్తిస్తూ, ఆయన చేసిన మేళ్ళకు కృతజ్ఞతలు తెల్పడంలో ఉన్న ఆనందం అది చేసే వారికి తప్ప ఇతరులకు అర్థం కాదు అంటూ మళ్ళీ కిచెన్ వైపు వెళ్ళింది.

ప్రభువా ఇంతకాలం నన్ను కాపాడినందుకు, పోషించినందుకు, రక్షించినందుకూ, నా పట్ల గొప్ప ప్రణాళిక కలిగినందుకు నీకు వందనాలు అంటూ దేవునికి మనసులోనే కృతజ్ఞతాస్తుతులు చెల్లించింది మహిత.

**యెహోవా దయాళుడు**
**ఆయనకే కృతజ్ఞత**
**స్తుతి చెల్లించుడి.**
**కృతజ్ఞతాలర్పించుడి – స్తుతులను చెల్లించుడి**
**కరువులు కలిగిననూ – కలతలు వచ్చిననూ**
**కరుణతో కొరతలను – తీర్చిన ప్రభునకు**

అంటూ సంతోషంగా పాడుతూ మిగతా రూమ్స్‌లో ఉన్న క్యాలెండర్ పేజీలను మార్చింది.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్



# బ్రదర్ ఆండ్రూ

## దేవుని సైనికుడు

### 1928 – 2022

**"దేవా నీవు భూమి మీద ఉండగా గ్రుడ్డివారికి చూపునిచ్చావు. అయితే ఇప్పుడు చూచుచున్న వారిని గ్రుడ్డివారినిగా చేయుము"**

ప్రపంచ వ్యాప్తంగా బ్రదర్ ఆండ్రూ సువార్తను ఇనుప తెరల (Iron Curtains) వెనుకకు తీసుకువెళ్ళడానికి మరియు హింసించబడుచున్న దేశాలకు(persecuted nations) మిషనరీగా ప్రసిద్ధి చెందాడు. కమ్యూనిజం అనే మహమ్మారి ప్రపంచ దేశాలను వణికించుచున్న సమయంలో దానిపై యుద్ధభేరిని మ్రోగించి ఆత్మీయ ఆకలితో అల మటిస్తున్న ప్రజలకు దేవుని వాక్యాన్ని అందించడానికి పూనుకున్నాడు ఆండ్రూ. తన ప్రాణాలను పణంగా పెట్టి దేవుని సహాయంతో సరిహద్దు దళాలను సునాయాసంగా దాటుకుంటూ పోలండ్, జెకోస్లావేకియా, యుగోస్లోవేకియా, హంగేరి, బల్గేరియా, రుమేనియా, రష్యా, తూర్పు జర్మనీ మరియు చైనా దేశాలలో సంచరించి దేవుని వాక్యము కొరకు ఆకలిదప్పులు గల ప్రజలను సంధించి వారికి బైబిళ్ళను ధారాళముగా పంచిపెట్టిన సాహసికుడు బ్రదర్ ఆండ్రూ. తన 'ఓపెన్ డోర్స్' పరిచర్య ద్వారా హింసించబడిన సంఘానికి ఎనలేని సేవ చేసి సెప్టెంబర్ 27, 2022లో దేవుని సన్నిధికి చేరిన ఆ అమర సైనికుడి గాథను తెలుసుకుందాం.

## బ్రదర్ ఆండ్రూ యొక్క ప్రారంభ జీవితం

'ఆండీ వాన్ డెర్ బిజ్ల్' అని పిలవబడే బ్రదర్ ఆండ్రూ 1928లో నెదర్లాండ్స్‌లో జన్మించాడు. అతని కుటుంబంలోని ఎనిమిది మంది పిల్లలలో ఆండీ 3వ వాడు. విట్టేలోని (Witte) వారి గ్రామంలో అత్యంత అధ్వాన్నమైన పరిస్థితుల్లో చాలా పేదరికంలో నివసించారు. ప్రతి ఆదివారం వారి కుటుంబం చర్చికి వెళ్ళేది. ఆ సమయంలో ఆండ్రూ సాహసాలకు వెళ్ళేవాడు. అతను చిన్నతనంలో చర్చ్ని పట్టించుకోలేదు మరియు అతని తల్లిదండ్రులకు ఉన్న దేవుని ప్రేమ చిన్నతనంలో అతనిని పెద్దగా ప్రభావితం చేయలేదు.

బ్రదర్ ఆండ్రూ చిన్నతనంలో 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. నెదర్లాండ్స్‌లో నివసించడం వలన ఆండ్రూ మరియు అతని కుటుంబం యుద్ధం యొక్క భయంకర పరిణమాలను ఎదుర్కొంది. అతని ఇంటి సమీపంలో డామ్లు పేల్చివేయబడటం వలన వరదలు మరియు విధ్వంసానికి గురికాబడ్డారు. నాజీలు అతని దేశాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఆండ్రూ తన యుక్తవయస్సులో ఎక్కువ భాగం నాజీల నుండి తప్పించుకోవడానికి తన వయస్సులో ఉన్న ఇతర యువకులతో కలిసి అడవుల నుండి పారిపోతూ గడిపాడు. నాజీలు నాజీ సైనికులుగా మారడానికి యువకులను పట్టుకోవడానికి ప్రయత్నించేవారు. ఆండ్రూ ఇతర యువకులతో కలిసి మరియు నాజీల సామగ్రిని దొంగిలించడం ద్వారా నాజీలపై వ్యతిరేకంగా పోరాడాడు.

నాజీలు ఆండ్రూ జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేశారు. యుద్ధం మరియు అణచివేత కారణంగా తన సొంత తల్లి ఆకలితో చనిపోవడాన్ని కూడా అతడు చూశాడు. ఆండ్రూ దీనిని వ్యక్తిగతంగా తీసుకున్నాడు మరియు దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడాలనుకున్నాడు. ఆండ్రూ అణచివేతను మరియు స్వేచ్ఛ లేకపోవడాన్ని అసహ్యించుకున్నాడు. తన ప్రజలు ఆకలితో ఉండటాన్ని కూడా అతడు భరించలేక పోయాడు. ఆండ్రూ 18 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు 'డచ్ రెసిస్టెన్స్' ఆర్మీలో చేరాడు. అతడు నాజీ పార్టీకి వ్యతిరేకంగా తన దేశ సైన్యంతో కలిసి అధికారికంగా పోరాడాలని నిర్ణయం తీసుకున్నాడు.

## సైన్యంలో అతని సమయం

ఆండ్రూ యొక్క ప్రారంభ యవ్వన జీవితం 'రక్తపాతం' యొక్క జ్ఞాపకాలను నింపింది. సైన్యంలో ఆండ్రూ యొక్క జీవితం కష్టతరమైనది. అతన్ని ఇండోనేషియాకు పంపినప్పుడు అతను ఒక తల్లి మరియు బిడ్డను చంపవలసి వచ్చింది. ఇది అతనిని భయపెట్టింది. అతను ఎల్లప్పుడూ తన తల్లి బైబిల్‌ను తన వద్ద ఉంచుకున్నప్పటికీ ఆ సమయంలో అతను ప్రభువు వైపు తిరగలేదు.

సైన్యంలో ఉన్నప్పుడు అతని తల్లి మరణించింది. ఇది ఆండ్రూ ఎక్కువగా మద్యం తాగడానికి దారి తీసింది. అలాగే, యుద్ధంలో అతను చూసిన భయానకత ఆండ్రూ యొక్క మద్య వ్యసనానికి చాలా దోహదపడింది. ఎంత ప్రయత్నించినా తనను వెంటాడే జ్ఞాపకాలను అతడు తప్పించుకోలేకపోయాడు, కానీ మద్యం మాత్రం పరిష్కారం కాదని యువకుడుగా ఆండ్రూ గ్రహించగలిగాడు.

20 సంవత్సరాల వయసులో ఆండ్రూ గాయపడ్డాడు. అతని పరిస్థితి మరింత నిరాశాజనకంగా మారింది. అతని చీలమండలం ద్వారా బుల్లెట్ వెళ్లడంతో అతని కాలు దాదాపుగా కత్తిరించబడింది. దీంతో అతని సైనిక జీవితం అకస్మాత్తుగా ముగిసింది.

## యేసును అనుసరించాలనే నిర్ణయం

ఆండ్రూ ఒక ఆసుపత్రిలో వికలాంగునిగా పడి ఉన్నాడు. అతనిని చూసుకోవడానికి నర్సులు తప్పమరెవరూ లేరు. ఈ నర్సులు ఫ్రాన్సిస్కాన్ సన్యాసినులు(Franciscan nuns). వారు చాలా ఆనందంగా ఉండేవారు. ఇది ఆండ్రూని ఎంతో ఆశ్చర్యపరిచింది. మీరు అన్ని సమయాలలో ఎలా చాలా ఆనందంగా ఉండగలుగుతున్నారు? అని వారిని అడిగినప్పుడు "ఇది క్రీస్తు ప్రేమ. ఇది మీ పక్కన ఉన్న పుస్తకంలో ఉంది" అని బదులిచ్చారు. వారు తన తల్లి బైబిల్ గురించి చెబుతున్నారని ఆండ్రూ గ్రహించాడు.

ఈ అనుభవం ఆండ్రూను దోషిగా నిర్ధారించింది. అతను ఇంతకు ముందు గుర్తించని అతనిలోని ప్రశ్నలను కూడా ఇది ప్రేరేపించింది. ఆండ్రూ సువార్తను గురించి ఆలోచించడం మొదలుపెట్టాడు.

సైన్యాన్ని విడిచిపెట్టిన తర్వాత, ఆండ్రూ తనను తాను ప్రయోజనం లేనివాడుగా భావించాడు. మరి

యు డచ్ సైన్యం యుద్ధంలో ఓడిపోయినప్పుడు అతను చనిపోవాలనుకున్నాడు. కానీ అతను ఆ సన్యాసినుల మాటలను జ్ఞాపకం చేసుకున్నాడు మరియు అతను తన తల్లికి ప్రభువుపై ఉన్న విశ్వాసాన్ని జ్ఞాపకం చేసుకున్నాడు.

ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత, ఆంధ్రూ తాను వెతుకుతున్న సమాధానాలను కనుగొనడానికి చర్చికి వెళ్లడం ప్రారంభించాడు. అతను దేవుని కోసం ఆకలితో ఉన్నాడు. చర్చి సమావేశాలకు, బైబిలు అధ్యయనాలకు హాజరయ్యేవాడు. అతను లేఖనాలను ఎక్కువగా చదవడం ప్రారంభించాడు. ఒక రాత్రి, దేవుని కొరకైన అన్వేషణలో, ఆంధ్రూ తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించాడు. అతను ఈవిధంగా ప్రార్థించాడు– "ప్రభూ, నువ్వు నాకు మార్గాన్ని చూపిస్తే, నేను నిన్ను అనుసరిస్తాను. ఆమెన్".

**మిషనరీగా పిలుపు**

ఆంధ్రూ తన జీవితాన్ని ప్రభువుకు అప్పగించిన తర్వాత, ఆర్నే డోంకర్ (Arne Donker)అనే సువార్తికుడు ఆంధ్రూ స్వస్థలమైన విట్టేలోకి వచ్చాడు. అక్కడ ఒక మిషనరీ సమావేశాన్ని నిర్వహించాడు. దానికి ఆంధ్రూ హాజరయ్యాడు. ఆ సమయంలో అతను ఇటీవల అంగీకరించిన రక్షణ సువార్తను ఇతరులకు అందించడానికి "అవును" అని చెప్పాడు. ఆంధ్రూకు ఇది ఒక చిరస్మరణీయమైన క్షణం. అతడు దేవుని పిలుపుకు తన సమ్మతిని తెలియజేసాడు.

పట్టణంలోగల ఒక కొత్త ఫ్యాక్టరీలో పని చేయడం ప్రారంభించాడు ఆంధ్రూ. దేవుడు తన దేశాన్ని విడిచిపెట్టే దిశలో తనను పిలుస్తున్నాడని ఆంధ్రూకు తెలుసు, కానీ అతను ఎక్కడకు వెళ్ళాలో ఖచ్చితంగా తెలియదు. కాబట్టి అతను ఫ్యాక్టరీలో తన సహోద్యోగులతో చాలా విజయవంతమైన బైబిలు అధ్యయనాన్ని ప్రారంభించాడు. తన చుట్టూ ఉన్న ఉద్యోగుల జీవితాలకు వెలుగుగా నిలిచాడు.

ఆంధ్రూకు విద్య లేకపోవడం మరియు అతని కాలు కుంటితనం కారణంగా చాలాకాలం సేవ చేయడానికి వెనుకాడాడు. కానీ ఇది దేవునికి అసాధ్యమైన విషయం కాదు. ప్రభువుతో ఒక రోజు ప్రార్థనలో, ఆంధ్రూ తన "బలహీనతలను" క్రీస్తుకు అప్పగించిన తర్వాత అతని చీలమండలం అద్భుతంగా నయం చేయబడింది. దేవుని పిలుపును అనుసరించి సెప్టెంబరు 1953లో ఆంధ్రూ (WEC) , గ్లాస్గో బైబిల్ కళాశాలలో తన అధ్యయనాలను ప్రారంభించాడు. ఆంధ్రూ అక్కడ రెండు సంవత్సరాలు చదువుకున్నాడు మరియు విశ్వాసంతో ఎలా జీవించాలో అనునది అక్కడ అతను నేర్చుకున్న అతి పెద్ద పాఠం. తన కళాశాల ప్రవేశ ద్వారం వద్ద, "దేవునిపై విశ్వాసం కలిగి ఉండు" అనే పదాలు ఆంధ్రూ దృష్టిని ఆకర్షించాయి. ద్వారం వద్ద ఉన్నందున, ప్రభువు తనకు ఇది బోధిస్తున్నాడని అతనికి అర్థమయ్యింది. ఇది తన నూతన ప్రయాణానికి ముందుమాటగా మారింది.

**బ్రదర్ ఆంధ్రూ యొక్క మిషనరీ శిక్షణ**

మిషనరీ శిక్షణలో, ఆంధ్రూ దేవుని ఏర్పాటు కోసం విశ్వాసాన్ని కలిగి ఉండుట నేర్చుకున్నాడు. ప్రతి విద్యార్థికి 1 పౌండ్ మాత్రమే ఇచ్చేవారు. వారు మిషనరీ పరిచర్య నిమిత్తం స్కాట్లాండ్‌కు పంపబడ్డారు. అక్కడ విద్యార్థులకు ఉండేందుకు స్థలం లేదు వారికి ఆహారం అందించబడలేదు. వారు తమ ప్రతి అవసరానికి దేవునిపై మరియు ఆయన ఏర్పాటుపై ఆధారపడవలసి వచ్చింది. ఒక నెల చివరిలో, ఆంధ్రూతో సహా ప్రతి విద్యార్థి తమ వద్ద తగినంత కంటే ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. దశమభాగం తర్వాత కూడా, వారు ప్రారంభించిన దానికంటే ఎక్కువ డబ్బు ఉంది. "ఈ విశ్వాస జీవితాన్ని గడిపిన సంవత్సరాలలో దేవుని శ్రద్ధ విఫలమవుతుందని నేను ఎన్నడూ తెలుసుకోలేదు" అని బ్రదర్ ఆంధ్రూ పలికేవారు. ప్రతి అవసరానికి ద్రవ్యపరంగా మరియు భౌతికంగా అందించబడింది. ఒకసారి వీసా కోసం ఒక షిల్లింగ్ కోసం తన వద్దనున్న షిల్లింగ్‌ను ఒక పేద వ్యక్తికి ఇచ్చాడు. కానీ అదే రోజు దేవుడు ఆంధ్రూకు 30 షిల్లింగ్‌లను మెయిల్‌లో అందజేసాడు.

ఆంధ్రూ తన మిషనరీ ప్రయాణం యొక్క తదుపరి అధ్యాయం కోసం విశ్వాసం యొక్క పెద్ద అడుగులు వేయవలసి వచ్చింది. కాలేజీ చదువు పూర్తయ్యాక దేవుడు తనని ఎక్కడికి పిలుస్తున్నాడో తెలియదు. ఆ సమయంలో కమ్యూనిస్ట్ దేశమైన పోలాండ్‌లో యువజన ర్యాలీ జరగనున్నదని ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలుసుకున్నాడు. ఆంధ్రూ దాని పట్ల ఎంతో ఆకర్షితుడయ్యాడు.

**ఇనుప తెరల వెనుక పరిచర్య**

1955లో పోలాండ్‌లోని వార్సాలో జరిగే

కమ్యూనిస్ట్ యువజన సమావేశానికి ఆండ్రూ వెళుతున్నప్పుడు పోలాండ్‌లో ఉన్న కమ్యూనిస్ట్ యువకులకు క్రీస్తును పరిచయం చేయడం ఆండ్రూ యొక్క ప్రధాన లక్ష్యం. ఆండ్రూ యొక్క ధైర్యం ఏమిటంటే, అతను రాకముందే తన క్రైస్తవ విశ్వాసాన్ని ప్రభుత్వానికి చెప్పాడు. ఆయన్ను ఇంకా అనేక దేశాల వారు ఆహ్వానించారు. దేవుడు తనను పోలాండ్ దేశానికి పిలుస్తున్నాడని స్పష్టంగా అర్థమయ్యింది. ఈ ప్రయాణం ఆండ్రూ జీవితాన్నే మార్చేసింది.

పోలిష్ ప్రజలపై కమ్యూనిజం చూపిన వినాశకరమైన ప్రభావాన్ని చూసినప్పుడు అతను చలించిపోయాడు. వార్సాను స్వయంగా అన్వేషించాలని నిర్ణయించుకున్న తర్వాత, ఆండ్రూ త్వరలోనే కమ్యూనిజంలోని చీకటి కోణాలను చూశాడు. కమ్యూనిస్ట్ పార్టీ పాలనలో పౌరులందరూ చాలా బాగా జీవిస్తున్నట్లు అనిపించింది. కానీ ఇది నిజం కాదు. ఆండ్రూ చూసినది అతనిని మరింత మిషనరీ పరిచర్య లోకి ప్రేరేపించింది. అతను చాలా మంది ప్రజలు అత్యంత పేద పరిస్థితుల్లో జీవిస్తున్నారని మరియు ఆధ్యాత్మికంగా మరింత పేదవారిగా ఉన్నారని తెలుసుకున్నాడు. వారు సువార్తలలో తిరస్కరించబడిన అన్యాయాన్ని ఎదుర్కొన్నారు.

ప్రజలు చాలా తక్కువ తాగునీరు మరియు తక్కువ మొత్తంలో ఆహారంతో ఘెట్టోలలో (ghettos) కిక్కిరిసిపోయారు. వారు చాలా మంది పిల్లలు తగినంత వస్త్రాలు, ఇల్లు లేకుండా ఉన్నారు. దీని కంటే ఘోరమైనది ఏమిటంటే, సువార్త మరియు బైబిల్‌పై అణచివేత. విరిగి నలిగిన జీవితాల్లో యేసుక్రీస్తు లేకపోవడమే ఆండ్రూ హృదయాన్ని ఎంతో కలిచివేసింది.

పోలాండ్‌లో ఉన్న సమయంలో, ఇనుప తెరల వెనుక పని చేస్తూ, ఆండ్రూ ప్రభువు నుండి తన పిలుపును అందుకున్నాడు. కమ్యూనిస్టులకు బైబిళ్లను తీసుకురావడానికి, క్రైస్తవ్యానికి వ్యతిరేకంగా హింసించబడిన చోటికి క్రీస్తుని తీసుకువచ్చే అత్యంత ప్రమాదకరమైన మిషన్ ఇది. కొత్త దేశాలకు వెళ్లే ముందు, అతను హాలండ్‌కు వెళ్ళాడు. ప్రపంచవ్యాప్తంగా క్రీస్తులో హింసించబడుచున్నప్రజలకు సహాయం చేసే మిషన్‌కు మద్దతునిచ్చాడు.

## కమ్యూనిస్ట్ దేశాల మధ్య మిషనరీ పరిచర్య

పోలాండ్‌కు తన మొదటి పర్యటన నుండి ఆండ్రూ అక్కడి ప్రజలకు బైబిళ్లను అందించడం ప్రారంభించాడు. అతను ఆ ప్రాంతంలోని ఒక చర్చిని సందర్శించాడు మరియు స్థానిక క్రైస్తవులను ఎలా ప్రోత్సహించాలో నేర్చుకున్నాడు. అతను సందర్శించిన మొదటి బాప్టిస్ట్ చర్చితో మూడు వారాలు గడిపాడు. చర్చి గొప్పగా ప్రోత్సహించబడినందున ప్రభువు తన పిలుపును ధృవీకరించాడని ఆండ్రూ భావించాడు. ఇది ఇనుప తెరల వెనుక సరిహద్దుల మీదుగా అతని మొదటి మిషనరీ ప్రయాణం. అతను ఏమి చేస్తున్నాడో కమ్యూనిస్టులకు తెలియగానే దేశం నుండి బహిష్కరించబడ్డాడు. బ్రదర్ ఆండ్రూ దేవుని రాజ్యానికి నిజమైన తిరుగుబాటుదారుడు.

పోలాండ్ నుండి, అతను కమ్యూనిజం నియంత్రణలో ఉన్న దేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. అతను తన వోక్స్‌వ్యాగన్ బీటిల్‌లో బైబిళ్లు లేని దేశాలకు వెళ్లాడు. ఈ బీటిల్ సరిహద్దుల గుండా బైబిళ్లను రవాణా చేసే అతని మిషన్ కోసం దేవుడు అందించిన వాహనం. దేవుని వాక్యం కోసం ఆకలితో ఉన్నవారికి అతను లేఖనాలను అందించేవాడు. తన ప్రయాణాలలోఅతడు ఎన్నోమార్లు హింసలను ఎదుర్కొన్నాడు. అతను సైన్యం నుండి దేవుని రక్షణపై మాత్రమే ఆధారపడి బైబిళ్లను కమ్యూనిస్ట్ సరిహద్దుల గుండా స్మగ్లింగ్ చేసేవాడు. అతడు ఈవిధంగా ప్రార్థించేవాడు – "దేవా నీవు భూమి మీద ఉండగా గ్రుడ్డివారికి చూపునిచ్చావు. అయితే ఇప్పుడు చూచుచున్న వారిని గ్రుడ్డివారినిగా చేయుము". ప్రభువు అతని ప్రార్థనకు సమాధానమిచ్చాడు. లెక్కలేనన్ని సార్లు, కాపలాదారులు వెనుక సీటులో దాచిన బైబిళ్లను చూడలేకపోయారు.

## సరియైన సహకారి మరియు పరిచర్య బృందం

బ్రదర్ ఆండ్రూ తన మిషనరీ పరిచర్యలో నమ్మకంగా ఉన్నాడు. 1958లో ఆండ్రూ కొర్నెలియా అని పిలివబడే "కోరీ వాన్ డామ్" (Corrie van Dam) అను స్త్రీని వివాహం చేసుకున్నాడు. వారు చాలా సంవత్సరాలు స్నేహితులుగా ఉన్నారు. చాలా కాలం పాటు భార్య కోసం దేవుణ్ణి ప్రార్థించిన తర్వాత, ప్రభువు వారిని ఒకచోట చేర్చాడని ఆండ్రూ కనుగొన్నాడు. ఆండ్రూ ప్రారంభించిన

పరిచర్యకు కొర్రీ ఎంతో మద్దతు నిచ్చింది. ఆండ్రూ ఒంటరిగా మిషనరీ ప్రయాణాలను కొనసాగి ంచినప్పుడు ఆమె వారి ఐదుగురు పిల్లలను పోషించే బాధ్యతను ధైర్యంగా చేపట్టింది. బైబిళ్ళను సరి హద్దులు దాటి తెచ్చిన ప్రతిసారీ అతని ప్రాణాలకు అత్యంత ప్రమాదం ఉంది. ఆండ్రూ జీవితంతో కొర్రీ ప్రభువును విశ్వసించింది.

కొన్ని దినాల తరువాత హాన్స్ అనే వ్యక్తి బ్రదర్ ఆండ్రూ యొక్క మిషనరీ యాత్రలలో సహాయకునిగా చేరాడు. హాన్స్ ఒక ముఖ్యమైన భాగస్వామిగా మారాడు. హాన్స్ చేరిన తర్వాత వారు ఒక రాడికల్ సమూహంగా ఎదిగారు. ఆండ్రూ ఒక బృందంతో కలిసి పనిచేయడం యొక్క ఫలాన్ని చూశాడు మరి యు అనేకులు మిషన్‌లో సహాయం చేయడం ప్రారంభించారు. ఆసియాకు వెళ్లేందుకు జట్టు మరింత బలపడింది . ఇక్కడ, వారు సువార్త ప్రకటించడం మరియు బైబిళ్లను పంపడం వంటి పరిచర్యను కొనసాగించారు.

వారు అక్కడితో ఆగలేదు. 1960ల తర్వాత, ఈ బృందం మధ్యప్రాచ్య మరియు ఇస్లామిక్ దేశాలలోకి వెళ్లింది. ప్రపంచవ్యాప్తంగా హింసించబడుచున్న చర్చిలను ప్రోత్సహించడం వారి లక్ష్యం. 2013లో, “మనం ఏదైనా చేయడం మొదలుపెడితే తప్ప అక్కడి క్రైస్తవులు ఏమీ చేయలేరు. వారు మనపై ఆధారపడి ఉంటారు. మనమంతా క్రీస్తులో ఒకే శరీరము... దేవునిలోఒకే ఒక దేశం ఉంది. మనం దానిని చేరుకోవాలి.” అని బ్రదర్ ఆండ్రూ ఉద్ఘాటించారు

## ప్రభావవంతమైన పరిచర్య

బ్రదర్ ఆండ్రూ అంకితభావం కారణంగా ప్రారంభమైన ‘ఓపెన్ డోర్స్’ అనే పరిచర్య ఇప్పుడు 27 కంటే ఎక్కువ దేశాలకు విస్తరించింది మరియు క్రీస్తు కోసం హింసించబడుచున్న60కు పైగా దేశాల ను వారు చేరుకున్నారు.

బ్రదర్ ఆండ్రూ తన జీవిత చరిత్ర ‘దేవుని స్మగ్లర్’ తోపాటు 15 ఇతర పుస్తకాలను రాశాడు. ఇందులో తనకు ఇవ్వబడిన దేవుని పిలుపు మరియు పరిచర్య లోని రహస్యాలను వెల్లడి చేశాడు.

1993లో, బ్రదర్ ఆండ్రూను నెదర్లాండ్స్ రాణి బీట్రిక్స్ ‘నైట్’ బిరుదుతో సత్కరించింది. నాలుగు సంవత్సరాల తరువాత, వరల్డ్ ఇవాంజె లికల్ ఫెలోషిప్ యొక్క ‘రెలిజియస్ లిబర్టీ’ అవార్డు హింసించబడుచున్న సంఘానికి అతడు చేసిన జీవితకాల సేవను మరియు సువార్తను వ్యాప్తి చేయడంలో అతని అభిరుచిని గుర్తించి ఇవ్వబడింది. 2003లో కాలిఫోర్నియాలో, అతనికి క్రిస్టియన్ అసోసియేషన్ ఆఫ్ సీనియర్ అడల్ట్స్ నుండి ‘హెరి టేజ్ ఆఫ్ ఫెయిత్‌ఫుల్‌నెస్’ అవార్డు లభించింది.

అమెరికా దేశానికి చెందిన స్థానిక తెగ ‘అపాచీ’ ఆయనకు ‘బ్లడ్ బ్రదర్’ అనే పేరును ఇవ్వడం ఆండ్రూ అత్యంత గర్వించదగిన పురస్కారం. 1980వ సంవత్సరంలో జరిగిన వేడుకలో భాగంగా అతనికి ‘అపాచీ’ పేరు పెట్టారు. దీని అర్థం “రేఖల ను ఛేదించేవాడు”.

ఇనుప తెరల పతనం తరువాత అతను సోవియట్ యూనియన్ మరియు తూర్పు ఐరోపాలో తన పని గురించి తూర్పు జర్మన్ స్టాసి నివేదికల కాపీలను పొందాడు. ఇవి 150 పేజీలకు పైగా ఉన్నాయి. వారికి అతనిని గురించిన చాలా విషయాలు తెలుసని గ్రహించిన ఆండ్రూ ఆశ్చర్యపోయాడు. అయినప్పటికీ అతని పరిచర్యను వారు పూర్తిగా నిరోధించలేకపోయారు.

ప్రస్తుతం, ఓపెన్ డోర్స్ కష్టతరమైన ముస్లిం దేశాలకు చేరుకోవడంపై దృష్టి సారించింది. ఏటా, 2 మిలియన్ బైబిళ్లు ఓపెన్ డోర్స్‌తో పనిచేసే వారి ద్వారా హింసించబడుచున్న క్రైస్తవులకు చేరుతున్నాయి. బ్రదర్ ఆండ్రూ ద్వారా దేవుడు ప్రారంభించిన ఈ పరిచర్య కారణంగా లెక్కలేనన్ని ఆత్మలు క్రీస్తు దగ్గరకు వచ్చాయి.

“సువార్తకు మూసి ఉన్న తలుపులు లేవు, మీరు ఒకసారి తలుపు గుండా వెళితే, మీరు తిరిగి బయటకు వస్తారా లేదా అని మీరు పట్టించుకోరు”

## ముగింపు

క్రైస్తవ మతం నిషేధించబడిన దేశాలకు సువార్తను తీసుకురావడానికి బ్రదర్ ఆండ్రూ ప్రతిరోజూ తన జీవితాన్ని ప్రమాదంలో పడేయడానికి సిద్ధంగా ఉండేవాడు. అతడు అనారోగ్యంతో మరణిస్తున్న వారికి మరియు హింసకు గురైన వారికి శుభవార్తను అందించాడు. దేవుని వాక్యం కోసం ఆకలితో ఉన్నవాళ్లకు బైబిళ్లను అందించాడు. సైనికులు, తుపాకులు, శత్రు సరిహద్దులు మరి యు ఇతర ప్రమాదాలను ఎదుర్కొన్నాడు. బ్రదర్ ఆండ్రూ క్రీస్తును తన ప్రాణం కంటే ఎక్కువగా

ప్రేమించేవాడు. క్రీస్తును తిరస్కరించిన దేశాలకు సువార్తను తీసుకురావడానికి అతడు తన జీవితాన్ని సజీవయాగంగా సమర్పించాడు.


బ్రదర్ ఆంద్రూ కథ ఎంతో స్ఫూర్తిదాయకమైనది మరియు ప్రతి విశ్వాసిని దేవుని సువార్త ప్రకటనకై పురికొల్పుతుంది. బ్రదర్ ఆంద్రూ సాహస గాథ 'God's Smuggler' అనే పుస్తకం యొక్క తెలుగు అనువాదం 'దేవుని సైనికుడు' 2012 లో ఎల్.ఇ.ఎఫ్ వారు ప్రచురించారు. Opendoors.org అను వెబ్ సైట్ ద్వారా ఈ పరిచర్య యొక్క పూర్తి వివరాలను మనం తెలుసుకోగలము.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

– రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్

++++++++

## నవంబర్'22 పజిల్ – మలాకీ (1-4 అధ్యాయాలు)



**అడ్డం**

2. నేను చేసిన ----- వారి జీవమునకు సమాధానమునకును కారణమాయెను.
3. ఇశ్రాయేలీయుల సరిహద్దులలో యెహోవా ----గా ఉన్నాడని మీరందురు.
5. ------ పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిస్తున్నాడు.
6. నేను యజమానుడనైతే నాకు ------ ఎక్కడ ఉన్నాడు?
10. ఆయన కంసాలి ------ వంటి వాడు (కుడి నుండి)
11. యెహోవా మార్పు లేని వాడు కనుక యాకోబు సంతతి వారు ------ కాలేదు.
12. యెహోవా ఎవరిని ప్రేమించెను?
13. నా మార్గములను అనుసరింపక ------ ను బట్టి విమరి ్శంచుటలో మీరు పక్షపాతులు.
14. అయితే నా నామమందు భయభక్తులు గలవారగు మీకు ------- సూర్యుడు ఉదయించును.
15. మనము నాశనమైతిమి, పాడైన మన స్థలములను మరల కట్టుకొందము రండని ఎవరు అనుకొందురు?
18. యౌవనమున పెళ్లి చేసికొనిన మీ భార్యల విషయంలో ------ ఉండకుడి.
21. దేనిని వారు ఏడ్పుతోను, కన్నీళ్లతోనూ, రోదనముతోను తడుపుదురు.
22. నా మందిరములో ఆహారముండునట్లు ------- భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసుకొని రండి.
23. ఆయన ------- సబ్బు వంటి వాడు (కుడి నుండి)
24. ఏశావును ద్వేషించి అతని పర్వతములను పాడుచేసి, అతని ----- అరణ్య మందున్న నక్కల పాలు చేసితిని.
25. ఎందుకు ముందుగా దూతను పంపుచున్నాడు?
26. నేను మీ మీదకి శాపము తెప్పించి మీకు కలిగిన ------ ఫలమును శపింతును.

**నిలువు**

1. నేను తండ్రినైతే నాకు రావాల్సిన ఘనత ఏమాయెను? అని ఎవరు అడుగుచున్నారు?
2. లోకులు ఎదోమీయుల దేశము భక్తి హీనుల ప్రదేశమనియు, వారు యెహోవా --- కి పాత్రులనియు పేరు పెట్టుదురు
4. కుమారుడు తన తండ్రిని ------
7. యెహోవాకు మొక్కుబడి చేసి చెడిపోయిన దానిని అర్పించు వంచకుడు------ (క్రింద నుండి)
8. ప్రవక్తయగు ఏలియా వేటిని పిల్లల తట్టును, తండ్రుల తట్టును త్రిప్పును (క్రింద నుండి)
9. మీరు కోరు నిబంధన దూత, తన ------ నకు హఠాత్తుగా వచ్చును.
12. ఎవరు సైన్యములకు అధిపతియగు యెహోవా దూతలు?
16. అతని------ ఆరోగ్యము కలుగజేయును.
17. ఆయన నామమును స్మరించుచు ఉండువారికి జ్ఞాపకార్థముగా ఒక గ్రంథము ఆయన ------ వ్రాయబడెను (క్రింద నుండి)
19. ఆయన వచ్చు దినమును ఎవరు ------?
20. మీలో ఒకడు నా బలిపీఠము మీద ------ అగ్నిరాజ బెట్టకుండునట్లు నా మందిరపు వాకిండ్లను మూయు వాడొకడు మీలో ఉండిన యెడల మేలు (క్రింద నుండి)
23. యెహోవానైన నేను ----- వాడను (క్రింద నుండి)

– సునీత రవిబాబు, గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్

# ప్రార్థనాంశాలు

## నవంబర్ 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి – రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, ఆఫీస్ అసిస్టెంట్: సహో.డి. సాయి, అకౌంటెంట్ : సహో.కె. శ్రీను, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్ :
హైదరాబాద్ – సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి – సహో. జి. జోషి
స్టాఫ్ :
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి– సహో.సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ : వికారాబాద్ – సహో.బి.రామకృష్ణ

**కొంపల్లి:** అల్వాల్, మైసమ్మగూడ, మేడ్చల్ ప్రాంతాలలో క్రమంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌కు విద్యార్థులు ఆసక్తిగా, క్రమంగా హాజరవుతున్నందుకు, క్రమంగా జరుగుతున్న ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి.

సిస్టర్ నీలిమ గారికి లాప్రోస్కోపిక్ హిస్టరెక్టమీ సర్జరీ విజయవంతంగా జరుగులాగున, సర్జరీకి అవసరమయ్యే మనీని దేవుడు సమకూర్చులాగున, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇంతవరకు దేవుని కృప, ఆయన కాపుదల, జరిగిన కన్సల్టేషన్ ప్రోగ్రాం, చైన్ ప్రేయర్స్, మార్నింగ్ ప్రేయర్స్‌ను బట్టి స్తుతించండి.

పరిచర్యలో దేవుని నడిపింపు, ఫాలోఅప్, బిబియస్, ఇబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, సింగిల్ మరియు అవివాహిత గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, గ్రాడ్యుయేట్స్ బైబిల్ స్టడీస్, డాక్ట్రిన్స్, డివోషన్స్, ప్రాక్టికల్ టాక్స్ తీసుకోగలుగునట్లు, మార్నింగ్, చైన్ ప్రేయర్స్, ప్రేయర్ వాక్స్, ఫాస్టింగ్, ఆల్‌నైట్ ప్రేయర్స్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**సనత్‌నగర్:** మెంటరింగ్ టాక్ సెప్టెంబర్ 3న మంచిగా జరిగినందుకు, ప్రతి శుక్రవారం మార్నింగ్ ప్రేయర్స్‌ను బట్టి, రెగ్యులర్ ఇజియఫ్, ఇబియస్‌లను బట్టి స్తుతించండి.

ఇబియస్ ఆరంభం కొరకు, నవంబర్‌లో జరిగే టెస్టిమొని రిట్రీట్, ఎక్సలెన్స్ ఇన్ స్టడీస్‌పై స్టూడెంట్స్‌కు స్పెషల్ టాక్ కొరకు ప్రార్థించండి.

**ఓయూ జోన్:** గత సం॥ పరిచర్యలో దేవుని నమ్మకత్వాన్ని బట్టి, ఇయు, ఇజియఫ్ నూతన కమిటీలు ఏర్పడినందుకు స్తుతించండి.

సీనియర్ అడ్వైజర్ కుటుంబం నియమించబడుట, ఇబియస్, బిబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, 28.10.2022 న సిస్టర్ విద్య వివాహం, నవంబర్ 24న గాస్పల్ మీటింగ్ కొరకు ప్రార్థించండి.

**మల్కాజ్‌గిరి:** విద్యార్థినీ విద్యార్థులకు ఇబియస్‌లు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

సీనియర్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, రెగ్యులర్ ఫాలోఅప్, నూతన విద్యార్థులు ఆత్మీయంగా స్థిరపడునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, గవర్నమెంట్ ఎస్సీ డిడి కాలేజ్ హాస్టల్ విద్యార్థుల రక్షణ, విద్యార్థినీల పరిచర్య ప్లానింగ్, ఇబియస్ ఆరంభం కొరకు ప్రార్థించండి

**అమీర్‌పేట్:** బ్రదర్ అప్పలరాజుకు యూఎస్‌లో ఉద్యోగం వచ్చినందుకు, భార్య సుజాత, పిల్లలు క్షేమంగా యూఎస్ వెళ్ళినందుకు స్తుతించండి.

రహమత్ నగర్ బాయ్స్ హాస్టల్‌లో పరిచర్యకు ద్వారాలు తెరువబడునట్లు, సిస్టర్ లక్ష్మి మరియు బ్రదర్ నరేష్ కుటుంబానికి దేవుడు సంతానం అనుగ్రహించునట్లు ప్రార్థించండి.

**ఎల్‌బి నగర్:** అనేకమంది గ్రాడ్యుయేట్స్ స్ప్రెకాన్‌కు హాజరైనందుకు, ఇసి ఫాలోఅప్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

కామినేని మెడికల్ హాస్టల్‌లో ఇబియస్ ఆరంభం, బైబిల్ స్టడీస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, ప్రేయర్ వాక్స్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**సన్ సిటి జోన్:** బ్రదర్ సుబ్బారావుకు పి.హెచ్‌డి పూర్తగునట్లు, బ్రదర్ అఖిల్ మరియు సిస్టర్ ఆనందిని ఎంగేజ్‌మెంట్‌ను బట్టి స్తుతించండి.

బదర్ అఖిల్ మరియు సిస్టర్ ఆనందిని వివాహ ఏర్పాట్ల కొరకు, సిస్టర్ శారద సేఫ్ డెలివరీ, బ్రదర్ సుబ్బారావు భవిష్యత్తు, వారి తండ్రి ఆరోగ్యం (బ్రెయిన్ స్ట్రోక్ వలన పక్షవాతం), సింగిల్ గ్రాడ్యుయేట్స్ శాంతరాజ్, శ్రీకాంత్, నోయల్, శేశిరెడ్డి కొరకు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూ హెచ్:** రెగ్యులర్ బైబిల్ స్టడీస్, స్ప్రెకాన్ మంచిగా జరిగినందుకు, బ్రదర్స్ సునీల్, రాజుల వివాహాలు మంచిగా జరిగినందుకు స్తుతించండి.

బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, యంపిసిలు మంచిగా జరుగునట్లు ప్రార్థించండి.

**ఖైరతాబాద్:** ఫ్యామిలీస్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ స్ప్రెకాన్‌కు హాజరైనందుకు, గర్ల్స్ న్యూ కాంటాక్ట్స్ దొరికినందుకు స్తుతించండి.

సిస్టర్ ప్రియ ఆరోగ్యం, నూతన ఇబియస్ ఆరంభం, డిటికి స్టూడెంట్స్ సిద్ధపాటు కొరకు ప్రార్థించండి.

**నాచారం:** క్రమంగా జరుగుతున్న ఇజియఫ్ బైబిల్ స్టడీస్, ఇజియఫ్ సభ్యులందరికి మంచి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

విద్యార్థినీల మధ్య బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల మధ్య బైబిల్ స్టడీస్ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** అందరికి దేవుని కాపుదల, భద్రత, క్రమంగా జరుగుతున్న ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి.

రెగ్యులర్ ఇబియస్ కొరకు, ఏజీ కాలేజ్ బైబిల్ స్టడీస్, సిస్టర్ శ్యామల ఆరోగ్యం, బ్రదర్ డానియేల్ ఆరోగ్యం, బ్రదర్ కళాదర్ తల్లి ఆరోగ్యం, సిస్టర్ దీప ట్రిప్ కొరకు ప్రార్థించండి.

**ఉప్పల్:** స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ ఫ్యామిలీస్‌కు దేవుని భద్రతను బట్టి స్తుతించండి.

ఇసి ఫాలోఅప్, రెగ్యులర్ ఇబియస్, రెగ్యులర్ ప్రేయర్స్ కొరకు ప్రార్థించండి.

**హైయత్‌నగర్:** స్ప్రెకాన్‌కు హాజరైన గ్రాడ్యుయేట్స్, విద్యార్థులు, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్, అందరికి దేవుని కాపుదల, సిస్టర్ చిన్నారి ఉద్యోగం, 317 జి.వో ప్రకారం సిస్టర్ స్నేహకు 5వ జోన్ కేటాయింపు, బ్రదర్ విజయ్ జీతం 25% పెరుగుదల, సిస్టర్ సంధ్యకు జిపిఏలో 8.56 వచ్చినందుకు, రాజు తండ్రి గారికి స్వస్థత లభించినందుకు, బ్రదర్ జాషువా తల్లి గారికి స్వస్థతను బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ పరిచర్యను, ఉద్యోగమును, కుటుంబమును బ్యాలెన్స్ చేసుకొనునట్లు, ఇయు, ఇజియఫ్ సభ్యులు చురుకుగా పనిచేయునట్లు, గ్రాడ్యుయేట్స్ పిల్లల చదువు, ఆరోగ్యం, సిస్టర్ రాణి మెడికల్ షాపు ప్రారంభించడానికి, బ్రదర్ మాన్యకు హైదరాబాద్‌కు బదిలీ కావడానికి, సిస్టర్ యశోద ఇంటి నిర్మాణం, సిస్టర్ సంధ్య జెఆర్‌యఫ్, టియస్‌పియస్సీ పరీక్షలకు సిద్ధపాటు, బ్రదర్ సుదర్శన్ వివాహం, ప్రభుత్వ ఉద్యోగం లభించునట్లు, సిస్టర్ సౌశీల్య వివాహం, సోదరి చదువులు, బ్రదర్ రామారావుకు కాన్సర్ నుండి స్వస్థత, టియస్‌పియస్సీకి సిద్ధపడుతున్న వారి నిమిత్తం, బేతని హెబ్రోన్ చర్చికి స్థలం కొరకు ప్రార్థించండి.

**హైటెక్ సిటీ జోన్:** విద్యార్థి, విద్యార్థినీలకు ఇబియస్ ఆరంభం, జరిగిన ఫాలో అప్, నూతన విద్యార్థులు చేర్చబడిచ దానిని బట్టి స్తుతించండి

రెగ్యులర్‌గా అందరు ఇయు, ఇజియఫ్‌కు

హాజరగునట్లు, వార్షిక ప్రణాళిక, నవంబర్ మొదటి వారంలో జరిగే పిక్నిక్, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, పరీక్షలు, ఇజియఫ్‌లో అందరికీ మంచి ఆరోగ్యం, కాపుదల, రెగ్యులర్‌గా యంపిసిలు జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ నాగయ్య, దేవయ్య, ధనకర్, హరకేశవ, సురేష్, ప్రశాంత్, ప్రదీప్‌ల వివాహాలు, ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. పి. ఆనంద్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)**
**కరీంనగర్ - సహో.డి.రాము**
**స్టాఫ్ :**
**కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత**
**ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి**
**స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్**

**గోదావరిఖని:** 3 కుటుంబాలు, 4 గ్రాడ్యుయేట్స్, 4గురు స్టూడెంట్స్ స్ప్రికాన్‌కు హాజరైనదుకు, రెగ్యులర్ మార్నింగ్ ప్రేయర్స్ క్రమంగా జరుగు తున్నందుకు స్తుతించండి.

ఫుడ్ పాయిజన్ వలన ఆరోగ్యం పాడై హాస్పటల్ లో చేరిన సిస్టర్ కుమారి దేవిడ్ సంపూర్ణంగా కోలుకునేటట్లు, పయనీరింగ్ ప్లేస్ సుల్తానాబాద్, ఔట్ రీచ్ మంథనిలో క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు ప్రార్థించండి.

**లక్షెట్టిపేట్:** స్ప్రికాన్‌కు హాజరైన వారిని బట్టి, బ్రదర్ సాగర్ కుటుంబానికి దేవుడనుగ్రహించిన బిడ్డను బట్టి స్తుతించండి.

విద్యార్థుల చదువు, ఆరోగ్యం, ఆత్మీయ జీవితం, రెగ్యులర్‌గా ఇజియఫ్ జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చొరవ కొరకు ప్రార్థించండి.

**జగిత్యాల:** జగిత్యాల, మెట్‌పల్లి ఇజియఫ్‌లను బట్టి స్తుతించండి.

ఇసి లేక వన్‌డే గాస్పల్ రిట్రీట్ ఏర్పాటు, లోకల్ స్టూడెంట్స్ లభ్యం, పొలాస అగ్రీ కల్చర్ యూనివర్సిటీ కాంటాక్ట్స్, ప్రేమలత గారికి సంపూర్ణ స్వస్థత, బ్రదర్ జాన్ తర్వగా కోలుకునేటట్లు ప్రార్థించండి.

**కాటారం:** కాటారం, భూపాలపల్లితో కలిసి జరిగిన ఇసి, మార్నింగ్ ప్రేయర్స్, అందరి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన విద్యార్థుల ఫాలోఅప్, ఇబియస్, బిబియస్, ఇజియఫ్, కంబైన్డ్ గ్యాదరింగ్‌లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, భవిష్యత్తు, నూతన గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** రీజియన్‌లో జరిగిన స్ప్రికాన్, మార్నింగ్ ప్రేయర్స్, చర్చిలలో ఇయు సండే జరిగినందుకు స్తుతించండి.

రెగ్యులర్ ఇబియస్, బిబియస్, స్టాఫ్ ఆరోగ్యం, ప్రయాణాలు, సిస్టర్ స్నేహ ఆరోగ్యం, స్టూడెంట్స్ చదువులు, ఆత్మీయ ఎదుగుదల, రెగ్యులర్ క్వయిట్ టైం కొరకు ప్రార్థించండి.

**మంచిర్యాల:** మంచిర్యాల పరిసర ప్రాంతాలలో రెగ్యులర్ బైబిల్ స్టడీస్ జరుగుతున్నందుకు, సింగరేణి కంపెని నుండి రిటైర్ అయిన బ్రదర్ సాగర్‌ను బట్టి స్తుతించండి.

బ్రదర్ స్టాన్లీ, సిస్టర్ లిల్లీ, బ్రదర్ రవీంద్రనాథ్, సిస్టర్ మేరీ, బ్రదర్ లూథర్‌కు మంచి ఆరోగ్యం, బ్రదర్ అజయ్‌కు మంచి ఉద్యోగం లభించునట్లు ప్రార్థించండి.

**చెన్నూర్:** స్ప్రికాన్‌కు హాజరైన గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ బట్టి, రెగ్యులర్ బైబిల్ స్టడీస్, నూతన కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

హెూటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసిన రవి తేజ, శ్రావణ్, రాజశేఖర్‌ల భవిష్యత్తు, క్రమమైన, అర్థవంతమైన ఇజియఫ్ కొరకు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఖమ్మం - సహో. రవి**
**వరంగల్ - సహో. రామకృష్ణ**
**స్టాఫ్ :**
**వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు**

**భూపాలపల్లి:** మొట్టమొదటి భూపాలపల్లి డిస్ట్రిక్ లెవర్ ఇసి జరిగినందుకు, హాజరైన 32 మంది విద్యార్థులను బట్టి, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, 2 ఫాలోఅప్స్ జరిగినందుకు స్తుతించండి.

ఇబియస్ సెల్ ఆరంభం కొరకు, విద్యార్థినీల బైబిల్ స్టడీ ఆరంభం కొరకు, అందుబాటులో

ఉన్న విద్యార్థులతో యంపిసి ఆరంభించునట్లు ప్రార్థించండి.

**మథిర:** బ్రదర్ ప్రసన్న ఇంటిలో ఇబియస్ ఆరంభమైనందుకు స్తుతించండి.

బిబియస్, యంపిసిలు ఆరంభించునట్లు ప్రార్థించండి.

**వరంగల్:** దేవుని కాపుదలను, స్పైకాన్‌కు హాజరైన గ్రాడ్యుయేట్స్ మరియు విద్యార్థులను బట్టి, ఎంఎస్సీ, ఎంసిఎ విద్యార్థుల పరీక్షలలో దేవుని సహాయాన్ని బట్టి స్తుతించండి.

ఔట్‌రీచ్ ప్లేస్, ఇసి ఫాలోఅప్ కొరకు, ఇయు, ఇజియఫ్ కమిటీలు, విద్యార్థుల చదువు, గ్రాడ్యుయేట్స్ ఆరోగ్యం, ఉద్యోగం,సిస్టర్ లీనా వివాహం, శ్రేష్ఠ ఆరోగ్యం కొరకు, నాని ఆరోగ్యం, గేట్ ప్రిపరేషన్ కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**నిజామాబాద్ - సహో. బి. విజయ్ కుమార్**
**మెదక్ - సహో. ఇమ్మాన్యుయేల్**
**స్టాఫ్ :**
**సంగారెడ్డి - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష**
**కామారెడ్డి-సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి**

**జహీరాబాద్:** లక్ష్మణ్‌కు కరీంనగర్‌లో బి.టెక్ సీట్ వచ్చినందుకు, పైడిగుమ్మల, కోహిర్, దిగ్వల్‌లలో బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

కంటికి లేజర్ ట్రీట్‌మెంట్ జరిగిన బ్రదర్ రోశయ్య వాళ్ళ పాప (3 నెలలు) త్వరగా కోలుకునేటట్లు, విద్యార్థినీలకు రెగ్యులర్ బిబియస్ మరియు ఫాలోఅప్, సింగిల్ మరియు లేడి గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చొరవ కొరకు ప్రార్థించండి.

**పఠాన్‌చెరువు:** బ్రదర్ గాగయ్య వీసా పని పూర్తయినందుకు, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

సిస్టర్ దీపిక పరంధామం (టీచర్) ఉట్కూర్ నుండి పటాన్ చెరువుకు ట్రాన్స్‌ఫర్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, రెగ్యులర్ మరియు అర్థవంతమైన యంపిసిల కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ఇంతవరకు దేవుని కాపుదల, పరిచర్యలో దేవుని నడిపింపు, స్పైకాన్‌కు హాజరైన వారిని బట్టి స్తుతించండి.

ఈ నెలలో జరగనున్న ఇబియస్, బిబియస్ అర్థవంతంగా జరుగునట్లు, యంపిసిల కొరకు, మార్నింగ్, ఈవినింగ్ ప్రేయర్స్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు మరియు ఉద్యోగాలు, పద్మ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలు, సిస్టర్ పద్మ అశోక్ ఇంటి నిర్మాణం, ప్రేమ, బ్లెస్సీ గ్రూప్ ఎగ్జామ్ కొరకు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. జి.సుందరం**
**మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి**
**స్టాఫ్ :**
**మహబూబ్‌నగర్ - సహో. రాజ్ కుమార్**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్:**
**నల్గొండ - సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి**

**హుజూర్ నగర్:** ఇసి మంచిగా జరిగినందుకు, 35మంది విద్యార్థులు రక్షణ పొందినందుకు, స్పైకాన్‌కు 6 కుటుంబాలు, 6గురు విద్యార్థులు హాజరైనందుకు, పరిచర్యలో అందరూ మంచిగా చొరవ తీసుకుంటున్నందుకు స్తుతించండి.

ఇసి హాజరైన వారికి ఫాలోఅప్, వారు బైబిల్ స్టడీస్ తీసుకునేలా, ఇబియస్, బిబియస్, యంపిసిలు, ప్రేయర్ వాక్స్ అర్థవంతంగా జరుగునట్లు, సువార్తీకరణ కొరకు, వార్షికప్రణాళిక అనుగుణంగా పరిచర్య జరుగునట్లు, ప్రతి విద్యార్థి, గ్రాడ్యుయేట్ ఆత్మీయ ఎదుగుదల, పరిచర్యలో చొరవ కొరకు ప్రార్థించండి.

**భువనగిరి:** ఇంతవరకు దేవుని కాపుదల, భద్రత, సిస్టర్ నర్మదకు వచ్చిన ఉద్యోగాన్ని బట్టి స్తుతించండి.

విద్యార్థినీల పరిచర్య, బిబియస్, ఇబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్ కొరకు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, వివాహాల కొరకు, గ్రాడ్యుయేట్స్ పరిచర్య, ఉద్యోగమును బాలెన్స్ కొరకు, వారి పిల్లల చదువు మరియు ఆత్మీయ ఎదుగుదల, ఇయర్

ప్లాన్, బ్రదర్ భరత్ తల్లి ఆరోగ్యం, సిస్టర్స్ కృప, నర్మద, గ్రేస్, శివమ్మల గారి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**నల్గొండ:** స్థానిక డాన్ బాస్కోలో స్పైకాన్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ ఉద్యోగం, పరిచర్యను బ్యాలెన్స్ చేయునట్లు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**హాలియా:** ఇసికి హాజరైన ఆంజనేయులు, శివమణి, జోసఫ్, ఇమ్మానుయేల్, మహేష్, నవీన్‌ను బట్టి, ఇబియస్ జరుగుతున్నందుకు స్తుతించండి.

ఇసికి హాజరైన వారి ఫాలోఅప్ కొరకు, స్థానికంగా పరిచర్య దర్శనం కలిగిన విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ వచ్చునట్లు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** హాజరైన 5గురు విద్యార్థులు, 6 ఫ్యామిలీస్‌ను బట్టి, ఇద్దరు విద్యార్థులు ఇసికి హాజరైనందుకు స్తుతించండి.

6గురు విద్యార్థుల ఇసి ఫాలోఅప్, పరిచర్యలో విద్యార్థుల చొరవ, సిస్టర్ రుక్మిణి వివాహం, శిరీష పై చదువుల కొరకు, రెగ్యులర్ బైబిల్ స్టడీస్ మరియు యంపిసిల కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** ఇసికి హాజరైన విద్యార్థులను బట్టి, సిస్టర్ కళావతికి వచ్చిన స్వస్థత, స్పైకాన్, మిషన్స్ కాన్ఫరెన్స్‌కు హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన వారందరూ డిటికి సిద్ధపడునట్లు, గ్రాడ్యుయేట్స్ చక్కగా విద్యార్థులను ఫాలోఅప్ చేయునట్లు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, ఆరోగ్యం, ఇయు పరిచర్యను వారు అర్థం చేసుకొనేటట్లు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్, వారి పిల్లల కొరకు, బ్రదర్ జోసఫ్ వివాహం, డా॥రమేష్‌బాబు మరియు సిస్టర్ సుజాతల ఆస్ట్రేలియా ప్రయాణం కొరకు ప్రార్థించండి.

## UNIP CELL PRAISING AND PRAYER POINTS

### Praising points

1. Regular Teen Bible Study, team leaders, and resource persons
2. Regular Bible studies at Bowenpally

### Prayer points

1. Formation of committees—Urban, Neighbours, and International Premier Institutes
2. Follow-up of E-Camp 2021 students: 40 attended, 37 accepted, and 3 have yet to decide.
3. Fellowship programme for young single graduates from November 2022
4. To conduct Combo camp at the earliest and pray for Bowenpally students, Teen Bible Study members, and last E-Camp delegates to attend the camp.

### Urban

### Prayer points

1. To restart Tarnaka Bible studies.
2. To plan a Christmas programme for the Tarnaka group.
3. For teens' weekly Bible studies to be effective and meaningful.
4. For senior students and graduates who can accept students as they are.
5. For the formation of teams.

### Neighbours

### Praising points

1. For last month's online prayer meeting
2.Our women graduate helpers visited MANUU for a prayer walk and they

shared the gospel with a Telegu student, Soumya.

### Prayer points

1. To have regular monthly prayer meetings.
2. To arrange a state level physical meeting for those who are thinking about Neighbours.
3. To equip ourselves to encounter Neighbours.
4. To have a state-level FNC committee.
5. To merge Neighbours ministry with regular EU ministry.
6. To plan for strategic ministry among Neighbours.
7. Active involvement of (Muslim background believers) MBBs among Neighbours
8. To collaborate with people of the same heart.
9. To have prayer walks in Neighbours populated colleges and areas.

### Maulana Azad National Urdu University (MANUU)

### Prayer points

1. Planning to start EBS in MANUU.
2. For the salvation of Soumya and Gopi, and pray that God may give them interest in attending EBS.
3. Pray for Pradeep's friend, who asked for scripture to be read, and pray that God may open doors for evangelism.
4. For Benjamin and Pradeep, God may give them wisdom to raise the testimony of our Lord Jesus Christ by using every opportunity.
5. Benjamin may know God's will in choosing his career.

### International Students

### Prayer points

For like-minded individuals to form groups and pray for international students on a monthly basis in every POCKET (EFLU, IBRIAHIMPATNAM, SITAFALMANDI, and other premier institutes).

### Premier institutes

### Prayer points

1. Bible studies for Premier Institute students.
2. For good ministry exclusively at IIT Hyderabad, BITS, and EFLU.
3. For like-minded individuals to form groups and pray for institutions on a weekly basis in every division where we have premier institutes, especially for Warangal.

# ADOPTED STATES

## Bihar

### Prayer Points

1. Need of two coordinators and one staff family.
2. A monthly requirement of about 2.5 lakhs.
3. Regular contributions from all EGFs and EU cells.
4. To raise local leaders and second-line leadership.
5. Effective functioning of all committees (EC, SPEC, Graduates Cell, State Student Cell, CNC, Evangelism Cell)
6. More open homes are needed where students can be mentored and get personal care.
7. The Bihar staff team is to work with all wisdom and faithfully.
8. All three regional committees may reach an unreached district.
9. Unreached campuses need to be reached.
10. Need of Tentmakers in various focus cities in Darbhanga, Bhagalpur, Begusarai, Muzafferpur, Motihari, and Gaya.

11. Need of missionary students in premier institutes
12. All EGFs and EUs grow in number and quality.
13. Open homes in Darbhanga and Gaya since there are no graduates.
14. A suitable place to be purchased for the Bihar EGF state office and staff quarters.

### Jharkand

#### Prayer Points

1. Praise God that the Jharkhand State annual conference was done successfully from October 22nd to October 24th, 2022.
2. Praise God for State students' cell orientation was done.
3. Pray for ISM and DHANBAD ICEU Christmas programmes that will be held on November 8th.
4. Pray for the State EC meeting this month.
5. Pray for the state newsletter to be published on time.
6. Participation of Jharkhand graduates in different national-level programs.

### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి



డిసెంబర్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు నవంబర్ 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com

++++++++

## అక్టోబర్'22 పజిల్ - యూదా (1 అధ్యాయం)

**జవాబులు**

అడ్డం

1. యేసుక్రీస్తు దాసుడు
3. అతిపరిశుద్ధమైన
6. మిఖాయేలు
9. ప్రేమ
11. నిర్జల మేఘములు
12. రక్షణను
13. అగ్నిలోనుండి
16. పోరాడవలెనని
17. రహస్యముగా
19. దూషించి తీర్పు తీర్చ
20. భయము

నిలువు

1. యేసుక్రీస్తు
2. యేడవవాడు
3. అపవాది
4. పరిశుద్ధాత్మ
5. నిత్యజీవార్థమైన
7. అపొస్తలులు
8. కనికరము
10. మహా దినమున జరుగు తీర్పు
14. నిత్యాగ్ని
15. ఆనందము

విజేత: **మహేశ్వరి, స్టడీ సెంటర్**

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

అమెరికా దేశములో ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలోని చివరి గురువారమును 'థ్యాంక్స్ గివింగ్' రోజుగా ఆచరిస్తారు. ఈ 'థ్యాంక్స్ గివింగ్' రోజున ఆ సంవత్సరంలో సహాయం చేసిన వారికి ధన్యవాదాలు తెలపడం, కుటుంబాలు కలిసి భోజనాలు చేయడం, ముఖ్యంగా సంవత్సరమంతా సహాయపడిన దేవునికి ధన్యవాదాలు తెలుపుతారు. ఆఫీసుల్లో కూడా ఉన్నత అధికారులు వారి దగ్గర పని చేసే ఉద్యోగస్థులందరికి ధన్యవాదాలు తెలుపుతారు. ఇది చక్కని ఆచారం. మనం పొందిన మేళ్ళను త్వరగా మరచిపోవడం (కృతజ్ఞతగా లేకపోవడం), వచ్చిన కష్టాలను, నష్టాలను నెమరు వేసుకోవడం మనకు పరిపాటి. అందుకే దావీదు ఇలా అన్నాడు, "నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము". దేవుడు చేసిన మేలులను వ్రాసుకొని ధన్యవాదాలు తెలపడం మంచిది. నీవు ఒకడప్పుడు ఎక్కడ, ఎలా ఉన్నావు? దేవుడు నిన్ను ఎక్కడకి తెచ్చాడు? నిన్ను వేరే వాళ్ళతో పోల్చుకోవద్దు. దేవుడు నీ జీవితంలో ఎలా పని చేస్తున్నాడో జాగ్రత్తగా గమనించు. కృతజ్ఞత కలిగి జీవించు. పది మంది స్వస్థ పరచబడితే కేవలం ఒక్కడు మాత్రమే తిరిగి వచ్చి కృతజ్ఞత చెల్లించాడు. ఈ సంవత్సరమంతా పరిచర్యకు ధారాళంగా సహాయము చేసిన మీకు ధన్యవాదాలు. దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**ప్రశ్న:** మా ఇజియఫ్‌లో స్టాఫ్ సపోర్ట్/జనరల్ సపోర్ట్ కొరకు వచ్చిన మిగులు ధనము ఉంది, దానిని ఇజియఫ్ ప్రాపర్టీ కొనడానికి వాడవచ్చా ?

**జవాబు:** వాడరాదు. ఏ అవసరానికి వచ్చిన ధనమును అదే అవసరానికి వాడవలెను. ఇజియఫ్‌కు ప్రాపర్టీ కొనడం ప్రత్యేక అవసరంగా భావించి ఆ అవసరం కొరకు మనం ప్రార్థించమని సభ్యులను కోరవచ్చును. అలా వచ్చిన ధనమును ఇజియఫ్ ప్రాపర్టీ కొనడానికి వాడవచ్చును.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. స్టాఫ్ ఇన్సూరెన్స్ చెల్లించగలిగిన దానిని బట్టి
3. గత కొన్ని మాసాలుగా ఉన్న లోటు తీర్చబడిన దానిని బట్టి

**ప్రార్థించండి**

1. డిసెంబర్ మాసంలో స్టాఫ్‌కు ఇచ్చే క్రిస్మస్ కానుక రూ. 2.3 లక్షలు కొరకు
2. పెరిగిన మన రాష్ట్ర బడ్జెట్‌కు (రూ.9.7 లక్షలు) అనుగుణంగా ఇజియఫ్స్ అన్నీ తమ కాంట్రిబ్యూషన్స్ పెంచులాగున
3. స్టడీ సెంటర్‌లో ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తి చేయడానికి
4. డిసెంబర్ మాసములో 20వ తేదీకల్లా అన్ని ఇజియఫ్స్ కాంట్రిబ్యూషన్ పంపులాగున

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు



సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 9.7 Lacs. | | | |
|---|---|---|---|
| Oct-22 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 8,10,293.00 | Field Staff Salary | 2,96,068.68 |
| Staff Support | 58,500.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,45,025.00 |
| Contribution Towards Deficit | 40,329.28 | Office Staff Salaries | 61,114.38 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 34,919.00 |
| | | Staff Health Insurance Phase - II | 51,444.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Gratuity Fund | 14,638.65 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Staff Training(National) | 28,500.00 |
| | | Repairs & Maintenance | 20,592.72 |
| | | Previous Deficit | 1,94,819.85 |
| **Total** | **9,09,122.28** | **Total** | **9,09,122.28** |
| **OTHER FUNDS** | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| UESI (Support from EGF's) | 2,03,300.00 | UESI | 2,03,300.00 |

# The ABC's of Thanksgiving

Although things are not perfect;
Because of trail or pain;
Continue in Thanksgiving;
Do not begin to blame;

Even when the times are hard;
Fierce winds are bound to blow;
God is forever able;
Hold on to what you know;

Imagine life without His love;
Joy would cease to be;
Keep thanking Him for all the things;
Love imparts to thee;

Move out of "Camp complaining";
No weapon that is known;
On earth can yield the power;
Praise can do alone;

Quit looking at the future;
Redeem the time at hand;
Start every day with worship;
To "thank" is a command;

Until we see Him coming;
Victorious in the sky;
We'll run the race with gratitude;
Xalting God most high;

Yes, there'll be good times and yes some will be bad; but . . .
Zion waits in glory...where none are ever sad!

Taken from https://www.wow4u.com/bethankful/

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.

(For Private Circulation)